నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 17, జూలై 2025 16 పేజీలు



# భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

## కలెక్టర్ హనుమంతరావు

అడ్డగూడూరు, జూలై 16 ప్రభాతవార్త

భూ భారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

2వ పేజీలో..





2 లో..

# సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు చేర్చాలి

## రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి

భువనగిరి ,జులై 16 ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు చేరేలా అధికార యంత్రాంగం సమన్వయంతో ముందుకు వెళ్లాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో రోడ్లు ,భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు

2వ పేజీలో..

2 లో..

# చర్చకు సిద్ధమా.. రేవంత్

## దమ్ముంటే రా..చిన్న సీతారాం తండా కు వెళ్దాం..

## అక్కడి రైతు చేతికే చెప్పు ఇద్దాం

## కాళేశ్వరంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్..

## కెసిఆర్ కట్టిన ప్రాజెక్టును కళ్ళకు కట్టినట్టు వివరించిన మాజీమంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట జూలై 16 ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని మాజీ సీఎం కట్టించిన కాలేశ్వరం ప్రాజెక్టు గురించి క అసలు వాస్తవాలపై, రైతులకు అర్థమయ్యే విధంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జిల్లాలో రైతులకు నీళ్ళొచ్చాయో లేదో రైతుల వద్దకే వెళ్లి తెలుసుకుందం అనిదమ్ముంటే రా..చిన్న సీతారాం తండా కు వెళ్దాం..అక్కడి రైతు

2 లో..







# భూగర్భ జలాలు పెంచేలా ప్రణాళికలు

## పురపాలికల్లో ఇంకుడు గుంతల నిర్మాణం

### సర్వే బృందాల ఏర్పాటు

### ఇంటింటి సర్వే చేపట్టనున్న బృందాల సభ్యులు

### వందరోజుల ప్రణాళిక అమలుకు చర్యలు

### ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఈ సంవత్సరం ఇంతవరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. జూలై రెండో వారం వచ్చినప్పటికీ పెద్దగా వర్షాలు కురవకపోవడంతో ఒకవైపు ప్రజలు, మరోవైపు రైతాంగం ఆందోళన చెందుతుంది. వ్యవసాయ పనులు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. తొలి ఏకాదశి వెళ్ళిపోయినప్పటికీ నేటి వరకు భారీ వర్షాలు కురవలేదు. ఏరు ముందా , ఏకాశిముందా అంటుంటారు. కానీ ఏకాదశి ముందు వచ్చింది. ఏరు మాత్రం రాలేదు. వర్షాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. భూగర్భ నీటిమట్టం పెరిగితేనే బోర్లు, బావులు నిర్మించుకోవచ్చు. వాటి కింద వరి తో పాటు పలు పంటలను సాగు చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలోనే మున్సిపాలిటీలలో భూగర్భ నీటిమట్టాన్ని పెంచేందుకుగాను ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



16వ పేజీలో..



15వ పేజీలో..

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

## అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

భువనగిరి రూరల్ జూలై 16 ప్రభాతవార్త

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించి మాట్లాడుతూ ఢిల్లీకి రాజు అయిన తల్లికి కొడుకే అయినట్లుగా అధికారికంగా ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి అయినా పార్టీకి ప్రతి ఒక్కరు విధేయులమేనని, పార్టీ కార్యాలయం దేవాలయం

## భూగర్భజలం పెంచేలా ప్రణాళిక

**(మొదటి పేజీ తరువాయి..)**

వర్షపు నీరు భూమిలోకి ఇంకిపోయేలా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ప్రభుత్వము ఈ మేరకు మున్సిపాలిటీల లో 100 రోజుల ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకుంటుంది. ప్రతి నివాసంలో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని పురపాలక కమిషనర్లకు రాష్ట్ర పురపాలక శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించే పనిలో అధికారులు నిమగ్నయ్యారు. ఇంకుడు గుంతల నిర్మాణం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తుంటారు. గ్రామాల్లో ఇప్పటికీ ఇంకుడు గుంతల నిర్మాణము ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంగతి తెలిసిందే. మంచి ఫలితాలు వస్తున్న నేపథ్యంలో మున్సిపాలిటీలలో కూడా ఇంకుడు గుంతల నిర్మాణము చేపట్టేలా వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉండగా 82, 340 నివాసాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 8 మున్సిపాలిటీలు ఉండగా 92,420 నివాసాలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు ఉండగా 61,790 నివాసాలు ఉన్నాయి. 19 మున్సిపాలిటీలలో మొత్తంగా 2,36,556 నివాసాలు ఉండగా ఇంకుడు గుంతలు లేని నివాసాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో వందరోజుల ప్రణాళిక ప్రవేశపెట్టి ఇంకుడు గుంతలు లేని గృహాలను గుర్తించి నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇంటింటికి సర్వే చేసేలా సర్వే బృందాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు కసరత్తు చేస్తున్నారు. ఇంకుడు గుంతలు లేని గృహాలను గుర్తించేం దుకు గాను వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, పారిశుద్ధ్య జవాన్లతో సర్వే బృందాలను ఏర్పాటు చేశారు. సదరు బృంద సభ్యులు ప్రతి గృహానికి వెళ్లి ఇంకుడు గుంతలు ఉన్నాయా లేవా పరిశీలించాలి. లేనిపక్షంలో ఇంకుడు గుంతలు నిర్మించుకోవడానికి నెల రోజులు సమయం ఇస్తారు. గడువులోగా ఇంకుడు గుంత నిర్మించకపోతే నోటీసులు కూడా జారీ చేస్తారు. ఎందుకు నిర్మించుకోలేదు కారణాలను తెలియజేస్తూ నోటీసులకు జవాబులు పంపాల్సి ఉంటుంది. సర్వే బృందాలు పకడ్బందీగా గృహాలకు వెళ్లి సర్వే చేస్తారు. ఈ మేరకు ఉన్నతాధికారుల నుండి ఉత్తర్వులు కూడా వెలువడ్డాయి. కొత్తగా మున్సిపాలిటీలలో గృహాలను నిర్మించుకునేందుకు అనుమతి ఇచ్చేముందు బోరుబావి వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకునేలా పురపాలక అధికారులు కఠినంగా వ్యవహరించాలని ప్రణాళిక విభాగాలకు సి డి ఎం ఏ నుండి ఆదేశాలు ఉన్నాయి. ఈ ప్రక్రియ అనుకున్న ప్రకారంగా ముందుకు సాగడం లేదు. గృహ నిర్మాణానికి అనుమతి ఇచ్చే ముందే దస్త్రంలో ఇంకుడు గుంత తప్పనిసరి అని పేర్కొంటారు. స్థలం విస్తీర్ణంతో నిమిత్తం లేకుండా ప్రతి ఇంటి ఆవరణలోని బోరు వద్ద ఇంకుడు గుంత ఉండాలన్న నిబంధన ఉంది. ఈ నిబంధనలు పాటించడం లేదు. కానీ ఇకముందు తప్పనిసరిగా గృహ నిర్మాణము చేసేటప్పుడు ఇంకుడు గుంతలు నిర్మించుకోక తప్పదు. లేనిపక్షంలో చర్యలు తీసుకుంటారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి గృహంలో ఇక ఇంకుడు గుంతలు నిర్మాణము చేయాల్సిందేనని పురపాలక శాఖ అధికారులు, కమిషనర్లు పేర్కొంటున్నారు. బృందాలను ఏర్పాటు చేయటంతో ఇక సర్వే ప్రారంభించనున్నారు. తీవ్ర వర్షా బావ పరిస్థితులు ఎదుర్కొనేందుకు ఇంకుడు గుంతల నిర్మాణము ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు అంటున్నారు. మున్సిపాలిటీలలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే మున్సిపాలిటీలలో చెత్తను తొలగించే విషయంలో సంపూర్ణ పారిశుధ్యం అమలుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. స్వచ్ఛ పురస్కారాలను కూడా ఇచ్చేందుకు నిర్ణయించారు. మున్సిపాలిటీలలో మంచి పరిశుభ్రతను పాటిస్తే స్వచ్ఛ పురస్కారాలకు ఎంపిక చేయనున్నారు. దీంతో మున్సిపాలిటీలలో పూర్తిస్థాయి పారిశుధ్యం నివారించవచ్చు. ఈ క్రమంలోనే మరో అడుగు ముందుకు వేసి ఇంకుడు గుంతల నిర్మాణము చేపట్టి భూగర్భ జలాన్ని పెంచేలా చర్యలు చేపట్టారు. ఇప్పటికే గ్రామాలలో ముమ్మరంగా ఇంకుడు గుంతల నిర్మాణము జరుగుతుంది. ఉపాధి సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఇంకుడు గుంతల నిర్మాణ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇక మున్సిపాలిటీలలో కూడా సర్వే పూర్తి కాగానే వందరోజుల ప్రణాళికలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణము చేపట్టి భూగర్భ నీటి మట్టాన్ని పెంచనున్నారు.

## చర్చకు సిద్ధమా.. రేవంత్..

**(మొదటి పేజీ తరువాయి..)**

చేతికే చెప్పు ఇద్దాం, వాళ్ల భూములకు నీళ్ల అందలేదంటే నన్ను కొడతారు. నీళ్ల అందినాయంటే నిన్ను కొడతారు. అని ఎద్దువ చేశారు. ఇంటి దొంగలను దొరకబట్టి. ఇక్కడనే పాతి పెట్టాలె, కండ్ల ముందు నీళ్ల పోతుంటే, రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు, కాళేశ్వరంపై కాంగ్రెస్ వర్గం మీడియా దుష్ప్రచారం చేసిందని ఆరోపించారు. కూలిందన్న ప్రాజెక్టుపై నేనే స్వయంగా కారులో తిరిగి వచ్చిన.. సాక్షాలన్నీ ప్రజల కళ్ళముందుంచిన., ఇసుక దందాకోసమే కాళేశ్వరం నీళ్లు ఇస్తలేరు, ఆ దారిలో 9 కిలోమీటర్లకు పైగా ఇసుక లారీలు ఆగి ఉన్నాయి, ప్రపంచంలోనే అద్భుతమైన ప్రాజెక్టు నిర్మించిన ఘనత కేసీఆర్ ది మాత్రమే. సూర్యాపేట జిల్లాకు లక్షలాది ఎకరాల్లో కాలేశ్వరం నీళ్లందించినం. కాలేశ్వరం కూలేశ్వరం అయిందని కాంగ్రెస్ బిజెపిలో విష ప్రచారం చేశాయి, కన్నెపల్లి నుంచి 380 కిలోమీటర్ల మేర ప్రవహించి సూర్యాపేటకు నీళ్ల వస్తున్నాయి, ఇసుక దందా కోసమే కాలేశ్వరం నీళ్ల ఎత్తిపోయడం లేదు. దీంతో రేవంత్ కు స్వామి కార్యం, స్వకార్యం రెండూ నెరవేరుతున్నాయి. పోయిన యాసంగిలో పొలాలు ఎందుకు ఎండినయో సమాధానం చెప్పాలి.. నీళ్ల పారె కాలువల్లో నేడు తుమ్మలు, సర్కారు చెట్లు మోలుస్తున్నాయ్, చంద్రబాబు లాంటి నీటిదొంగలతో చర్చలెందుకు, చంద్రబాబు పంపిన వాళ్ళను సలహాదారులు గా పెట్టి మరింత దిగజారినవ్, మేడిగడ్డలో ఒకటి, రెండు పిల్లర్లు మాత్రమే కుంగిపోయినయ్, మోటార్లు పాడైతే రిపేర్ చేయించుకోమా, కుంగిన పిల్లర్ ను రిపేర్ చేయకుండా.. కుంటిసాకుతో రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్నారు, చరిత్రలో ఎప్పుడు లేనివిధంగా గోదావరిలో 38 లక్షల క్యూసెక్కుల వరద నీరు, కాలేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు 19 సబ్ స్టేషన్లు, 21 పంపు హౌజ్ లు అన్ని. 203 కిలోమీటర్ల మీద సొరంగాలు.. 1531 కిలోమీటర్ల మేర గ్రావిటీ కెనాల్స్, 98 కిలోమీటర్ల మేర ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్టు, 240 టీఎంసీల నీటి వినియోగం ఉన్నది. ఇది కాలేశ్వరం ప్రాజెక్టు సమగ్ర స్వరూపం, ఇప్పుడు నీళ్ల ఇస్తే కాళేశ్వరం పైన చేసిన ఆరోపణలు తప్పని తేలుతుందని భయం, కెసిఆర్ కు మంచి పేరు వస్తుందని మరో భయం పట్టుకుంది. ప్రపంచంలోనే కాళేశ్వరం ఓ అద్భుతమైన ప్రాజెక్టు అని.. ఆనాడు కేంద్ర మంత్రులు, మేధావులు ప్రశంసించారు. కెసిఆర్ గొప్పతనాన్ని దేశ నలుమూలలా చాటిచెప్పారు, ముందు చూపుతో ఆయన తీసుకునే నిర్ణయాలన్నీ అద్భుతం అని కితాభించారు, ఇప్పుడు నువ్వు ఏదో కుంటి సాకులు చెబితే రైతులు నమ్మరు, ఇకనైనా చంద్రబాబుకు గులాంగిరి మాని.. తెలంగాణ రైతాంగంపై దృష్టి పెడితే మంచిది . నీళ్ల ఇస్తే రైతులు పంట సాగు చేసుకుని బాగుపడతారని రైతులతో రాజకీయం చేస్తే మంచిది కాదని అన్నారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చెప్పిన విషయాన్ని పూర్తిగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**



అన్నారు. బుధవారం అడ్డగూడూరు తాహాసీల్దార్ కార్యాలయంలో భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన పరిష్కరించుటకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. వచ్చిన ప్రతి దరఖాస్తు భూ భారతిలో తప్పక నమోదు చేయాలన్నారు. దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలన్నారు. భూభారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన దరఖాస్తులన్నీ సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మానాయికుంట గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇండనిర్మాణ పనులను పరిశీలించి ధరలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు చేర్చాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల ప్రక్రియ పై సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై మంత్రి అడగగా సంబంధిత అధికారులు యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 9,374 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని , అందులో బాగంగా 6,836 ఇండ్లు మార్క్ ఔట్ చేయడం జరిగిందని, ఇంకొన్ని వివిధ దశలో ఉన్నాయని మంత్రికి వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులలో అతిపేద లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా జిల్లాలో లోన్లు ఇప్పించామని తెలిపారు. జిల్లాలో అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల మంజూరి గురించి సంబంధిత అధికారులు మంత్రికి వివరిస్తూ జిల్లాలో 11960 రేషన్ కార్డ్ లు మంజూరు చేయడం జరిగిందని , ఆ రేషన్ కార్డులో 38,328 కుటుంబ సభ్యులు కలిగియున్నారని, ఇవి కాక మెంబర్ ఆడిషన్ కింద జిల్లాలో 33879 కార్డు లబ్ధిదారుల్లో 56,645 కుటుంబ సభ్యులను కొత్తగా చేర్చడం జరిగిందన్నారు .అదే విధముగా జిల్లా లో మొత్తం 45,839 కార్డు లకు గాను 94,973 కుటుంబ సభ్యులను నమోదు చేయడం జరిగిందని మంత్రికి వివరించారుఈ కార్యక్రమంలో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చర్చకు సిద్ధమా.. రేవంత్..

**(మొదటి పేజీ తరువాయి..)**

మాత్రమే. సూర్యాపేట జిల్లాకు లక్షలాది ఎకరాల్లో కాలేశ్వరం నీళ్లందించినం. కాలేశ్వరం కూలేశ్వరం అయిందని కాంగ్రెస్ బిజెపిలో విష ప్రచారం చేశాయి, కన్నెపల్లి నుంచి 380 కిలోమీటర్ల మేర ప్రవహించి సూర్యాపేటకు నీళ్ల వస్తున్నాయి, ఇసుక దందా కోసమే కాలేశ్వరం నీళ్ల ఎత్తిపోయడం లేదు. దీంతో రేవంత్ కు స్వామి కార్యం, స్వకార్యం రెండూ నెరవేరుతున్నాయి. పోయిన యాసంగిలో పొలాలు ఎందుకు ఎండినయో సమాధానం చెప్పాలి.. నీళ్ల పారె కాలువల్లో నేడు తుమ్మలు, సర్కారు చెట్లు మోలుస్తున్నాయ్, చంద్రబాబు లాంటి నీటిదొంగలతో చర్చలెందుకు, చంద్రబాబు పంపిన వాళ్ళను సలహాదారులు గా పెట్టి మరింత దిగజారినవ్, మేడిగడ్డలో ఒకటి, రెండు పిల్లర్లు మాత్రమే కుంగిపోయినయ్, మోటార్లు పాడైతే రిపేర్ చేయించుకోమా, కుంగిన పిల్లర్ ను రిపేర్ చేయకుండా.. కుంటిసాకుతో రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్నారు, చరిత్రలో ఎప్పుడు లేనివిధంగా గోదావరిలో 38 లక్షల క్యూసెక్కుల వరద నీరు, కాలేశ్వరం అంటే 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు 19 సబ్ స్టేషన్లు, 21 పంపు హౌజ్ లు అన్ని. 203 కిలోమీటర్ల మీద సొరంగాలు.. 1531 కిలోమీటర్ల మేర గ్రావిటీ కెనాల్స్, 98 కిలోమీటర్ల మేర ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్టు, 240 టీఎంసీల నీటి వినియోగం ఉన్నది. ఇది కాలేశ్వరం ప్రాజెక్టు సమగ్ర స్వరూపం, ఇప్పుడు నీళ్ల ఇస్తే కాళేశ్వరం పైన చేసిన ఆరోపణలు తప్పని తేలుతుందని భయం, కెసిఆర్ కు మంచి పేరు వస్తుందని మరో భయం పట్టుకుంది. ప్రపంచంలోనే కాళేశ్వరం ఓ అద్భుతమైన ప్రాజెక్టు అని.. ఆనాడు కేంద్ర మంత్రులు, మేధావులు ప్రశంసించారు. కెసిఆర్ గొప్పతనాన్ని దేశ నలుమూలలా చాటిచెప్పారు, ముందు చూపుతో ఆయన తీసుకునే నిర్ణయాలన్నీ అద్భుతం అని కితాభించారు, ఇప్పుడు నువ్వు ఏదో కుంటి సాకులు చెబితే రైతులు నమ్మరు, ఇకనైనా చంద్రబాబుకు గులాంగిరి మాని.. తెలంగాణ రైతాంగంపై దృష్టి పెడితే మంచిది . నీళ్ల ఇస్తే రైతులు పంట సాగు చేసుకుని బాగుపడతారని రైతులతో రాజకీయం చేస్తే మంచిది కాదని అన్నారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చెప్పిన విషయాన్ని పూర్తిగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఎంపీలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి

*పెద్దవూర జూలై 16 ప్రభాత వార్త*



ట్రాఫిక్ నిబంధనలతోనే రోడ్డు ప్రమాదాల నివారించవచ్చని, ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని ఎస్సై ప్రసాద్ అన్నారు. బుధవారం పెద్దవూర పోలీస్ స్టేషన్ లో కిరాణా వర్తక షాప్స్ యజమానులతో రోడ్డు,ట్రాఫిక్ నిబంధనల పైన అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. కిరాణా సరుకుల కోసం వచ్చే వాహన దారులు షాప్స్ ముందు పెట్టే వాహనాల పైన ప్రజల రాక పోకలకు జరిగే అంతరాయం పట్ల వచ్చే ఇబ్బందులను వారికి వివరించారు. అలాగే దిది కెమెరాలు ఏర్పాటు పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిరాణా యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య

*పెద్దవూర జూలై 16 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మకమైన విద్య అందుతుందని ఎంఈఓ తరి రాము అన్నారు. బుధవారం ఉదయం జడ్పీహెచ్ పెద్దవూర పాఠశాలలో ప్రార్థన సమయానికి హాజరైన మండల విద్యాధికారి చల్మారెడ్డిగూడకు చెందిన దివ్యాంగుడైన చారి పని చేయలేని స్థితిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో పాఠశాల ఆశ్రయించగా మానవత్వాన్ని చాటుతూ విద్యార్థులు, ఉపాధ్యాయులు రూ.5,000 సాయం అందిం చారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ పులిచెర్ల పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయ సమావేశం నిర్వహించారు. లిప్ కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఎఫ్ ఆర్ ఎస్ హాజరు, యాప్ లో నమోదు సకాలంలో చేయాలన్నారు. ఐఎఫ్ పి ప్యానల్స్ వినియోగిస్తూ బోధన కొనసాగించా లన్నారు. ఆ తర్వాత ప్రాథమిక పాఠశాల పులిచెర్ల సందర్శించి సమీక్ష, బేస్ లైన్ టెస్ట్ పరిశీలన చేశారు. అనంతరం ఉట్లపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలు, హాజరు, ఉపాధ్యాయుల హాజరు వివరాలు పరిశీలించారు. ప్రాథమిక పాఠశాల పెద్దవూర నందు ఆనందంగా నిర్వహించిన గోరింటాకు వేడుకలో పాల్గొనివిద్యార్థులకు ఆషాఢమాస శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పులిచెర్ల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, సి.ఆర్.పి పరమేష్ తదితరులు ఉన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు.

ఎస్సై ముత్తయ్య

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జూలై 16** యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని నాగార్జునసాగర్ టౌన్ ఎస్సై ముత్తయ్య కోరారు, బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగార్జునసాగర్ నందు పోలీస్ శాఖ మరియు జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని, విద్యార్థి దశలో మత్తు పదార్థాలకు అలవాటు చేసేందుకు బయట వ్యక్తులు ప్రయత్నిస్తారని ప్రలోభాలకు వంగకుండా మత్తుపదార్థాలకు బానిస కావద్దని ఆయన కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి రవాణా చేసిన సాగు చేసిన వారి వివరాలను పోలీసు శాఖకు తెలపాలని కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. చుట్టూ జరిగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని చదువు కోసం ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆచార్యులు డి రాజశేఖర్ బోధనా సిబ్బంది సతీష్ చంద్ర సిహెచ్ వెంకటయ్య ఏఎస్ఐ గురునాధరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బుద్ధవనం సందర్శించిన ఖమ్మం జిల్లా పర్యటక అధికారి

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త జులై 16*

నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధవనాన్ని బుధవారం నాడు ఖమ్మం జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి సందర్శించి పరిశీలించారు.





బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన మహా స్థూపం లో బుద్ధ జ్యోతిని ఖమ్మం జిల్లా పర్యాటక శాఖ అధికారి వెలిగించారు. అనంతరం వీరు బుద్ధ చరితవనం, జాతకవనం ధ్యానవనం స్థూప వనాలను సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్, బుద్ధవనం విశేషాలను వివరించారు. అనంతరం ఖమ్మం జిల్లా పర్యాటకశాఖ అధికారి సుమన్ చక్రవర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజా సంబంధాల మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు బుధవారం నాడు నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని సందర్శించినట్లుగా తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలోని నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి సమీపంలో సుమారు 8 ఎకరాల స్థలంలో బుద్ధిష్ట్ థీమ్ పార్కును ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు జరుగుతున్నాయని తెలిపారు. దీనికిగాను నాగార్జునసాగర్ లో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన బుద్ధవనాన్ని సందర్శించి పరిశీలించామన్నారు. దీనిపై నివేదికను జిల్లా కలెక్టర్ మరియు ఉన్నత స్థాయి అధికారులకు అందజేయనున్నట్లుగా తెలిపారు.

## అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారునికి ఘన సన్మానం

*హాలియా, ప్రభాతవార్త, జూలై 16:*



తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన అంతర్జాతీయ కబడ్డీ క్రీడాకారుడు సూరి వెంకటేశ్ ను హాలియాలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బుధవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాకు చెందిన సూరి వెంకటేష్ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు పలుమార్లు ప్రాతినిధ్యం వహించి, జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని, ఉస్మానియా యూనివర్సిటీ జట్టుకు పలుమార్లు ప్రాతినిధ్యమయించి ఆలిండియాలో మెడల్స్ సాధించడం జరిగింది. పోస్టల్ డిపార్ట్మెంట్ స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సాధించి డిపార్ట్మెంటు జట్టుకు సేవలు అందించి ప్రస్తుతం కోచ్ గా వ్యవహరిస్తున్నారు. ప్రో కబడ్డీ లో తెలుగు టైటాన్స్ కు కోచ్ గా వ్యవహరించారు. గత కొన్ని సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్కు సేవలందిస్తూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కబడి అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికైనారు. కార్యక్రమంలో పాఠశాల పిడి వెంకటరామిరెడ్డి, జాతీయ కబడ్డీ క్రీడాకారుడు ఏడుకొండలు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎడవల్లి రాంబాబు, నరేష్, చంద్రశేఖర్, రాము, రమేష్, అనిల్, చంద్రశేఖర్, మంగ్య నాయక్, రవి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయ సముద్రం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు - చెర్కుపల్లి శాంతికుమార్

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త 16** బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం వల్ల చౌడంపల్లి గ్రామానికి ప్రయోజనం శూన్యం అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెర్కుపల్లి శాంతి కుమార్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. చౌడంపల్లి గ్రామానికి చెందిన 90 రైతుల భూములు కోల్పోయినా ఉదయ సముద్రం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని ఆయన అన్నారు.సొంత ప్రక్క గ్రామామైనా బ్రహ్మణ వెల్లంలకు చెందిన రాష్ట్ర రోడ్ల భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కొమటిరెడ్డి వెంకట్ రెడ్డి చోరవ తిసుకుని రైతులకు నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.




## పేకాట రాయుల్లపై కేసు నమోదు

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జులై 17:*



బుధవారం మండల పరిధిలోని చింతలపాలెం గ్రామ శివారు లో నమ్మదగిన సమాచారంతో ఆరుగురు వ్యక్తులు పేకాట డబ్బులను పందెం గా పెట్టి ఆడుతున్నారని సమాచారం మేరకు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ వీర శేఖర్ పేకాట ఆడుతున్న జక్కుల చంద్రయ్య బైసు కాషయ్యా కురుమేటి ప్రభు దాస్ అడవిదేవులపల్లి మండలానికి చెందిన ఆదర్శ్ కుమార్ లను పట్టుబడగా జానీ మొరం రామయ్య అను వ్యక్తులు పరారయ్యారు అవ్వగా వారి నుండి 3500/ రూపాయల నగదు, ఐదు మొబైలు ఫోన్స్, రెండు బైక్ లను సీజ్ చేసి, వారిపై కేసు నమోదు చేయబడినది అని తెలిపారు


## జానయ్యకు సీఎస్ఈలో ఉస్మానియా వర్సిటీ నుంచి డాక్టరేట్



**హాలియా, ప్రభాతవార్త, జూలై 16:** పేద కుటుంబం.. పెద్ద కుటుంబం.. తండ్రి చిరుద్యోగి.. ఆర్థిక ఇబ్బందులు.. సామాజిక వివక్ష.. ఇన్ని కష్టాల మధ్య మరొకరైతే చదువును నిర్లక్ష్యం చేస్తారు.. లేదా మధ్యలో వదిలేస్తారు.. కానీ, ఆ పిల్లాడు పరిస్థితులను చాలెంజింగ్ గా తీసుకున్నాడు.. పుస్తకమే సమస్తం అనుకున్నాడు.. చిన్నచిన్న పనులు చేస్తూనే చదువు కొనసాగించాడు.. ఇప్పుడు ప్రతిష్ఠాత్మక ఉస్మానియా వర్సిటీ నుంచి డాక్టరేట్ సాధించే స్థాయికి ఎదిగాడు హాలియాకు చెందిన బొడ్డుపల్లి జానయ్య. తాజాగా ఈయన ఖకంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ఖ లో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ సాధించారు. ప్రతిష్ఠాత్మక సీబీఐటీ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ సురేష్ పబ్బోజు (డైరెక్టర్, ఏఈసీ అండ్ సీవోఈ) గైడెన్స్ లో పీహెచ్ డీ పూర్తిచేశారు. జానయ్య తండ్రి పశువుల ఆస్పత్రిలో అటెండర్, తల్లి గృహిణి. వీరికి ఐదుగురు సంతానంలో ఒకరైన జానయ్య... హాలియా జెడ్పీహెచ్ఎస్ లో చదువుతూనే గోలీ సోడాలు, పండ్లు అమ్మడం, మక్క బుట్టలు కాల్చి అమ్మడం వంటి పనులు చేస్తూ ఎంతో కొంత డబ్బు సంపాదిస్తూ కుటుంబానికి ఆర్థికంగా భారం కాకుండా చూసుకున్నారు. అదే సమయంలో పదో తరగతిలో స్కూల్ మొదటి ర్యాంకులో నిలవడం విశేషం. టెన్త్ లో ప్రతిభ కనబర్చడంతో హాలియా స్రృజన జూనియర్ కళాశాలలో ఇంటర్ ఉచితంగా చదివేందుకు అవకాశం ఇచ్చారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న జానయ్య.. ఇంటర్ లో హాలియా మండల టాపర్ గా నిలిచారు.

## మాతంగి యాదయ్య మృతికి ప్రసన్నరాజ్ సంతాపం

**కట్టంగూర్, జులై 16, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన మాజీ విద్యా కమిటీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మాతంగి యాదయ్య మృతి చెందడంతో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ ఆయన మృతదేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊట్కూరు ఏడుకొండలు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులుయాదవ్, జిల్లా నాయకులు మేకల రమేష్, గుండాల మల్లేష్ గౌడ్, పాతూరి శిశుపాల్ రెడ్డి, కట్ట శంకర్, కార్డింగ్ అశోక్, మేడి వెంకన్న, దాసరపు చంద్రయ్య, మేకల పరశురామ్, మేకల పరమేష్ తదితరులు పాల్గొన్నారు



## చదివే సమాజంలో ప్రతి వ్యక్తిని ఉన్నత స్థానానికి చేరుస్తుంది డిఎస్పి శ్రీధర్ రెడ్డి



మునగాల జులై 16 ప్రభాతవార్త

చదువే ప్రతి వ్యక్తిని ఉన్నత స్థానానికి చేరుస్తుందని కోదాడ డిఎస్పి మామిళ్ళ .శ్రీధర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాల లో నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చు కోవాలన్నారు. విద్యార్థి దశ నుండి విద్యా భ్యాసంపై ఏకాగ్రతతో చదివి నట్లయితే ఉన్నత శిఖరాల అధిరోహించ వచ్చునారు. వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని, విద్యార్థి దశలోనే ప్రతి విషయానికి విద్యార్థులు క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో జీవితం అందాకారంలో కి పోతుందన్నారు.ప్రతి వ్యక్తికి విద్యార్థి దశ అత్యంత ప్రధానమని పాఠశాల విద్య , కళాశాల విద్యలో ఎక్కువ మంది విద్యార్థులు చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు లోనై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల అవకాశాలను అందిపుచ్చుకొని బాగా కష్టపడి చదివి ప్రయోజకులై ఉద్యోగాలు సంపాదించుకోవాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల కలలు నెరవేర్చే విధంగా ముందుకు పోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్ కుమార్, పాఠశాల ప్రత్యేక అధికారి సునీతారాణి, పాఠశాల ఉపాధ్యాయ బృందం స్థానిక పోలీస్ సిబ్బంది విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి



కోదాడ, జులై 16, ప్రభాతవార్త:

ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొట్టిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో బుధవారం చోటుచేసుకుంది పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కానుగ బండ గ్రామానికి చెందిన వెంకటేష్ (23) మఠంపల్లి మండల కేంద్రంలో చేపల వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు వ్యక్తిగత పనులు నిమిత్తము కోదాడకు వస్తున్న క్రమంలో బాలాజీ నగర్ వద్ద యూటర్న్ తీసుకుంటున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు మృతుడి తండ్రి ఈదా గోపయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై సుధీర్ కుమార్ తెలిపారు.

## జిల్లా జేఏసీ కోశాధికారిగా కొండా సైదులు

గరిడేపల్లి, జులై 16, ప్రభాతవార్త :



గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ జిల్లా జేఏసీ కోశాధికారిగా మండలంలోని రాయినిగూడెం గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ కొండా సైదులు ఎన్నికయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్కే నాయుడు సమక్షంలో బుధవారం జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఈ కమిటీలు సూర్యాపేట జిల్లా బిల్ కలెక్టర్ జెఎసి కోశాధికారిగా సైదులు ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన బిల్ కలెక్టర్ జేఏసీ గరిడేపల్లి మండల అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఆయన ఎంపిక పట్ల

## విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలి



నడిగూడెం, జులై 16, ప్రభాతవార్త:

ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ విద్యార్థుల నమోదు తో పాటు విద్యార్థుల రోజువారి హాజరు శాతాన్ని పెంచాలని ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని పరీక్షలకు సంసిద్ధం చేయాలని ఇంటర్ బోర్డ్ జాయింట్ సెక్రటరీ భీమ్ సింగ్ అధ్యాపకులను కోరారు. బుధవారం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఈ విద్యా సంవత్సరం నమోదైన ప్రథమ సంవత్సరం అడ్మిషన్లు రోజువారి విద్యార్థుల హాజరు శాతం పరిశీలించారు.ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు ప్రతి అధ్యాపకులు విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలని కోరారు.కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నందున , విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నడిగూడెం కళాశాల విద్యార్థులకు బస్సు హాస్టల్ వసతి కల్పించాలని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జాన్ పాపా అధికారి దృష్టికి తీసుకువచ్చారు.కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు.అధ్యాపకులు శ్రీధర్ కృష్ణ మహేష్ వీరన్న ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యల నియంత్రణలో విఫలం

నడిగూడెం, జులై 16, ప్రభాతవార్త:



కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో, గురుకుల పాఠశాలల్లో, ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ వసతి గృహాలలో గత 18 నెలల కాలంలో వంద మంది విద్యార్థులు మృతి చెందారని భారతరాష్ట్ర సమితి మండల సమన్వయ కమిటీ సభ్యులు అనంతుల ఆంజనేయులు అన్నారు. స్థానికంగా బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మహత్యల నియంత్రణలో ప్రభుత్వము విఫలమైందన్నారు. ఫుడ్ పాయిజన్, పాము కాటు, భవనాలపై దూకడము, ఉరి వేసుకుని విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నందున ప్రభుత్వము అధికారులు పట్టించుకోకపోవడం సరైనది కాదన్నారు. పూర్తిస్థాయి సౌకర్యాలను విద్యార్థులకు కల్పించాలన్నారు. నడిగూడెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడటం బాధాకరమన్నారు. ఈ ఆత్మహత్యకు కారకులు ఎవరో నిర్ధారణ చేసి కఠినంగా శిక్షి ంచాలని విద్యార్థి కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలన్నారు. లేనిపక్షంలో భారత రాష్ట్ర సమితి తరఫున న్యాయ పోరాటం చేసి బాలిక కుటుంబానికి న్యాయం చేస్తామని ఆంజనేయులు స్పష్టం చేశారు.

## రైతు గుర్తింపు కార్డు కోసం ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

మునగాల జులై 16 ప్రభాతవార్త

రైతు గుర్తింపు కార్డు కోసం ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏవో బి. రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పాస్ పుస్తకం కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. 17 న నేలమర్రి ,జగన్నాధపురం, మునగాల, 18 న నేలమర్రి, నరసింహులగూడెం, కలకోవ 19 న మాధవరం, నరసింహుల గూడెం,కలకోవ 22 న ఆకుపాముల ,రేపాల, మునగాల 23 న తాడువాయి, రేపాల, నారాయణగూడెం 24 న వెంకట్రాంపురం, సీతానగరం, కోదండరాంపురం 25 న ఈదులవాగు తండా, విజయ రాఘవపురం, ముకుందాపురం 26 న నరసింహాపురం, తాడ్వాయి స్టేజ్ , బరాకత్ గూడెం, కృష్ణానగర్ 28 న తిమ్మారెడ్డి గూడెం కొక్కిరేణి 29 న ఆకుపాముల, రేపాల మునగాల 17 నుండి 29 వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో ని గ్రామపంచాయతీ కార్యాలయంలో క్లస్టర్ గ్రామాలైనఆకుపాముల ,రేపాల, మునగాల, నేలమర్రి రైతు వేదికల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఏ ఈ ఓ లు భవాని, నాగు ,రమ్య తేజ లు ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో చేయించుకున్న వాళ్ళు మళ్ళీ చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతులు వారి పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డుకి లింక్ అయిన ఫోన్ నెంబర్ గల ఫోన్ ను తీసుకొని ఆయా గ్రామాల్లోకి వచ్చిన వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) లను సంప్రదించి రైతు గుర్తింపు కార్డు కొరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ కు నమోదు చేసుకోవాలన్నారు.




## కమ్యూనిస్టు పార్టీ లోకి రండి



నడిగూడెం, జులై 16, ప్రభాతవార్త:

కమ్యూనిస్టు పార్టీ నుండి వెళ్లినవారు తిరిగి పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిపిఎం నాయకులు బీరవల్లి సీతారామరెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగాల ఫలితంగా పార్టీ నేటికీ పటిష్టంగా ఉందని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడుతుందన్నారు. పార్టీని వీడిన వారంతా తిరిగి పార్టీలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొరట్ల శ్రీనివాస్, అనంతుల కృష్ణయ్య, మల్లెల వెంకన్న, ప్రసాదు, పాండు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ నీటి విడుదలకు డిమాండ్

నడిగూడెం, జులై 16, ప్రభాతవార్త:

సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయాలని మండల పరిధిలో ని ఆయకట్టు గ్రామాల రైతులు కోరుతున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు సరిపడా ఉన్నందున సకాలంలో విడుదల చేస్తే రైతులు నాట్లు వేసుకునే అవకాశం ఉంటుందన్నారు. రైతులు కరిగట్టు చేసి సిద్ధంగా ఉంచారు. నారుమల్లు కూడా సిద్ధంగా ఉంచారు. ఎడమ కాలువ నీరు విడుదల చేస్తే నాట్లు వేసేందుకు రైతులు సమాయత్తమవుతున్నారు. మండల పరిధిలోని రామాపురం, సిరిపురం, వల్లపురం, నారాయణపురం, శ్రీరంగాపురం, రత్నవరం, చాకిరాల తదితర గ్రామాలు సాగర్ ఎడమ కాలువ పరిధిలో ఉన్నాయి. రైతులు నీటి విడుదలకై ఎదురుచూస్తున్నారు. అదునులో నాట్లు వేస్తే ఆశించిన పంట దిగుబడి పొందవచ్చు. ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

## ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు సహకారం

కోదాడ, జులై 16, ప్రభాతవార్త:



ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం ఆర్థిక సహకారం అందించి అండగా ఉంటుందని సంఘం అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఎర్నేని బాబు అన్నారు. బుధవారం పట్టణం లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 10 ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి బాసర ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించిన విద్యార్థులు పొట్ల వర్షిత, షేక్ ఆఫీషా లను అభినందించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కేవలం విద్య ద్వారానే పేదరికం జయించి సమాజంలో ఉన్నత స్థానానికి చేరుకుంటారన్నారు. తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న కలలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బానోతు సుశీల బాయి, ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నజాజల శ్రీనివాసరావు, రెడ్ల కుంట మాజీ సర్పంచ్ సాధినేని అప్పారావు, మల్లెల పుల్లయ్య, సాతులూరి హనుమంతరావు, వేమూరి విద్యాసాగర్, రావెళ్ల కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, ముత్తవరపు రామారావు, ఉపాధ్యాయులు పుణ్యవతి, మంగమ్మ, స్వరూప, వరలక్ష్మి ృ, శ్రీదేవి, యామిని,నీరజ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## భువనగిరి శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి

*వలిగొండ జులై 16 ప్రభాతవార్త:*





సాగునీటి కాలువల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గోకారం చెరువు నుండి ప్రారంభమయ్యే ధర్మారెడ్డి కాల్వపై అధికారులతో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం కాలువ మరమ్మతుల పనులను కాలువ వెంట మోటార్ సైకిల్ పై తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భువనగిరి నియోజకవర్గంలోని ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి, బునాదిగాని, భీమ లింగం కాలువల మరమ్మతుల గురించి పదేపదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామ్యూల్ తో కలిసి పరిస్థితి తెలియజేయడం జరిగిందని అన్నారు. నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జలయజ్ఞంలో భాగంగా కాలువలను నిర్మించడం జరిగిందని అన్నారు. అనంతరం పది ఏండ్లు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న కాలువలను పట్టించుకో లేదని తాను పాదయాత్ర చేస్తే నిధులు ఇస్తామని ఇవ్వలేదని అన్నారు. గోకారం చెరువు నుండి వెళ్లే ధర్మ రెడ్డిపల్లి కాలువ పనులను పరిశీలించడం జరిగిందని కాలువ వెడల్పు కోసం భూసేకరణ అవసరమని రైతుల సహకారం ఉండాలని కోరారు. గత ప్రభుత్వం కాళేశ్వరం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయతో కమిషన్లు దండుకున్నారని అన్నారు. ధర్మారెడ్డి పల్లి కాలువ ఇంతకుముందు 1.50 మీటర్ల వెడల్పు, 30 క్యూసెక్కుల నీరు ప్రవహించే విధంగా ఉండేదని, ప్రస్తుతం కాలువ వెడల్పును ఆరు మీటర్లకు పెంచి 350 క్యూసెక్కుల నీటిని ప్రవహించే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. దీంతో వలిగొండ, రామన్నపేట, చిట్యాల, నార్కెట్ పల్లి వరకు వందలాది చెరువుల నింపుతూ వేలాది ఎకరాలకు సాగునీటిని అందిస్తుందని అన్నారు. భువనగిరి నియోజకవర్గంలోని కాలువల కోసం ప్రభుత్వం 500 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని దీంతో 70 వేల ఎకరాలకు సాగునీటి అందించే అవకాశం ఉందని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ మనోహర్, ఆర్డీవో శేఖర్ రెడ్డి, డిప్యూటీ డిఈ కృష్ణారెడ్డి, ఏఈఈలు బలరాం, తరుణ్ తేజ, విద్యుత్ శాఖ డిఈ మల్లికార్జున, ఏఈ నరసింహ, తహసిల్దార్ దశరథ. ఎంపీఓ కేదారేశ్వర్, ఎమ్.ఆర్.ఐ కరుణాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అపర్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి అదనపు సర్వేయర్‌ను నియమించాలి

*వలిగొండ జులై 16 ప్రభాతవార్త*



:వలిగొండ మండలంలోని 37 గ్రామాల్లో ఉన్న రైతాంగం సర్వేయర్ సక్రమంగా అందుబాటులో ఉండకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ యొక్క భూముల ఎక్కువ తక్కువలను సరి చేసుకునేందుకు అనేకమంది తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని వెంటనే అదనపు సర్వేయర్ నియమించాలని బుధవారం డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ దశరథ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ జిల్లాలోని అతిపెద్ద మండలం గా ఉన్న వలిగొండ మండలానికి ఒక్కరే సర్వేయర్ ఉండడంతో వారు సక్రమంగా రైతులకు అందుబాటులో లేక రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఒకవైపు ఉన్న ఒక్క సర్వేయర్ ను బునాది గాని, ధర్మారెడ్డి పల్లి, కాలేశ్వరం కాలువల సర్వేల కోసం పై అధికారులు నిరంతరం పంపుతుండడంతో సర్వేయర్ అందుబాటులో లేకపోవడంతో రైతులు తమ పంట పొలాలను కొలిచేందుకు రోజుల తరబడి తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని, వెంటనే జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి రెవిన్యూ అధికారులు స్పందించి మండలానికి అదనంగా సర్వేయర్ ను నియమించాలని, రైతాంగ సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, మండల నాయకులు మంగ బాలయ్య, కందగట్ల సాయి రెడ్డి, కంబాలపల్లి మల్లేశం, రైతులు నరసింహ, నాగయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

*రామన్నపేట, జూలై 16 ప్రభాతవార్త*

మండలంలోని వెల్లంకి గ్రావ నానికి చెందిన కత్తుల బాలమణి అనారోగ్య కారణాలచే మృతి చెందగా, బుధవారం ఆది జాంబవ యువజన సంఘం నాయకులు అమె మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తక్షణ సహాయంగా 3000 రూపాయల ఆర్థిక సహాయం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సండ్ల లింగయ్య, ఉపాధ్యక్షులు తలారి శేఖర్, కోశాధికారి కురుమ వెంకటేష్, ఆ యొక్క కార్యదర్శి జింక లింగయ్య, సభ్యులు నకరికంటి మహేష్, చేగురి ముత్యాలు, కుల పెద్దలు జింక యాదయ్య, ఎర్రోళ్ల నరసింహ, తలారి నరసింహ, చేగూరి మల్లేష్, సండ్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

*వలిగొండ జులై 16 ప్రభాతవార్త*



: మండలంలోని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన గంగ దారి ఉపేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అతని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి యాభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే విధంగా మృతుని మిత్రులు 2006 2007 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు సమకూర్చిన 52వేల రూపాయలు అతని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి అందజేశారు. అంతేకాకుండా వలిగొండ పట్టణానికి చెందిన శ్రీరామ్ ఫోటో స్టూడియో యజమాని తన ఫోన్ లో స్టేటస్ పెట్టుకోగా స్పందించిన మిత్రుల సహాయంతో సమకూర్చిన 45 వేల రూపాయలను మృతుని ఇద్దరు కుమార్తెల పేరుపై సుకన్య సమృద్ధి యోజన పథకం కింద జమ చేసి రసీదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పదవ తరగతి క్లాస్మేట్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త



## ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన సీఈఓ

*బీబీనగర్, జూలై 16 ప్రభాతవార్త:*



మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా పరిషత్ సీఈవో ఎన్. శోభారాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయ రికార్డులను పరిశీలించి అనంతరం టీ. పోల్ లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు వారిగా మాఫింగ్ కి అవగాహన ఆన్లైన్లో వి.సిలో పాల్గొన్నారు. అనంతరం మండలంలోని కొండమడుగు గ్రామంలో గల పశువుల సంతలో ఎస్ బి ఎం క్రింద నిర్మించిన కమ్యూనిటీ సానిటేషన్ సెంటర్ ను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రగతిని పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో వై. శ్రీనివాస్ రెడ్డి, పర్యవేక్షకులు హరిశివ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*ఆత్మకూరు(ఎం), జూన్ 16 ప్రభాతవార్త:*



శారీరక, మానసిక వైకల్యం కలిగి చలన సంబందమైన లోపంతో ఇబ్బంది పడేవారు ఫిజియోథెరపీ ద్వారా అవవయవాల పనితీరును మెరుగు పరచుకునే అవకాశం ఉందని జిల్లా విద్యాశాఖ కార్యాలయ ఐఈ.కో ఆర్డినేటర్ పి.లింగారెడ్డి అన్నారు. మండలంలోని భవిత కేంద్రంలో ప్రతి బుధవారం, శనివారం నిర్వహించే పిజియోథెరపీ క్యాంపు ను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరఫిస్ట్, ఉపాధ్యాయులు అందిస్తున్న శిక్షణ ద్వారా చిన్నారుల్లో గుణాత్మక మార్పులు వస్తాయన్నారు. ప్రతి రోజు ఇంటి వద్ద కూడా చిన్నారులకు తల్లిదండ్రులు వ్యాయామం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎంఓ షేక్ జాని అఫ్గన్, మండల విద్యాధికారి కె.మహాదేవ రెడ్డి, పిజియోథెరపీ డా.శ్రీనివాస్, ఐఈఆర్పి సిహెచ్.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కొండమడుగులోప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటుకు స్థల పరిశీల

*బీబీనగర్, జూలై 16 ప్రభాతవార్త:*



మండలంలోని కొండమడుగు గ్రామంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు కోసం స్థలాన్ని జిల్లా పరిషత్ సీఈవో ఎన్. శోభారాణి బుధవారం పరిశీలించారు. గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 573 లో 20 గుంటల స్థలాన్ని యూనిట్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఆర్ ఐ వెంకట్ రెడ్డి, పిఆర్ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## ...కలెక్టర్ ఇలా త్రిపాఠి

చండూరు,16జూలై, ప్రభాతవార్త:



రేషన్ కార్డుల ధరఖాస్తులను వెంటనే విచారణ చేసి పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్డీవో శ్రీదేవిని ఆదేశించారు.బుధవారం చండూరు ఆర్డీవో కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.భూ భారతికింద వచ్చిన ధరఖాస్తులు,వాటి ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ధరఖాస్తులను పరిశీలించారు.గతంలో ఇచ్చిన ఆదేశాల మేరకు భూ భారతి ధరఖాస్తులను కేటగిరీలవారిగా విభజించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.డివిజన్‌పరిధిలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల పురోగతికి తగు సూచనలు చేశారు.రేషన్‌కార్డులకు వచ్చిన ధరఖాస్తులన్నింటిపై తక్షణమే తగు విచారణ చేయించి పరిష్కరించాలన్నారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ ఆర్డీవోతో మాట్లాడి తెలుసుకున్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,ఆర్డీవో శ్రీదేవి,కార్యాలయ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి పరామర్శ

తరిగొప్పుల, జూలై 16 ప్రభాతవార్త :



ఇటీవల ప్రమాదానికి గురై, శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ మేయినాబాద్ లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి ని మండల కేంద్రానికి చెందిన జెగ్గయ్యపేట బిఆర్ఎస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి ఆరోగ్య స్థితి గతులు తెలుసుకున్నారు. ప్రజా నాయకుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్, మాజీ వార్డ్ మెంబర్ పరుమని కొమురయ్య, ఆవుల సంపత్, ఆవుల కనకయ్య, సొంటెక్క మొగిలి, ఏసోల్లా రాజు, గొలుసుల రాజు, సొంటెక్క కనకయ్య, సొంటెక్క చంద్రయ్య, గొలుసుల కర్ణాకర్, దేవులపల్లి రవి, బత్తుల రాజు పాల్గొన్నారు.

## 16 టిప్పర్ల ఇసుక సీజ్



హుజూర్ నగర్ టౌన్, జూలై 16, ప్రభాతవార్త :

హుజూర్ నగర్ పట్టణ పరిధిలో ఫణిగిరి గట్టు మోడల్ కాలనీ ఇండ్ల నిర్మాణానికి ఉపయోగం చాల్సి న ఇసుకను అనుమతి లేకుండా అక్రమంగా రవాణా చేస్తు న్న 16 టిప్పర్ల ఇసుకను పట్టుకొ ని సీజ్ చేసినట్లు తహసి ల్దార్ ఎం. నాగార్జున రెడ్డి బుధ వారం తెలిపారు. పట్టణం లోని సాయి రాజ్యలక్ష్మి రైస్ మిల్ వద్ద రెండు టిప్పర్ల ఇసుక, కౌండిన్య ఫంక్షన్ హాల్ వద్ద 10 టిప్పర్ల ఇసుక, వేపల సింగారం రోడ్డులో 4 టిప్పర్ల ఇసుకను అనుమతి లేకుండా తరలించినట్లుగా గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపా రు.

## ఘనంగా సంకీర్త్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు



చండూరు,16జూలై,ప్రభాతవార్త:

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మునుగోడు శాసన సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కుమారుడు సుశి ఇన్ఫ్రాఅండ్ మైనింగ్ లిమిటెడ్ కంపెనీ ఎండి కోమటిరెడ్డి సంకీర్త్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను బుధవారంఇ చండూరు పట్టణంలోని కస్తూరిబా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో కేక్ కట్‌చేయించి, విద్యార్థులకు పెన్నులు,ప్యాడ్లు,జామెట్రీబాక్స్ పంపిణీ చేశారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు మాట్లాడుతూ 2025-26 విద్యాసంవత్సరంలో 10వ తరగతిలో మొదటిర్యాంకు వచ్చినవారికి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు బహుమతి కోమటిరెడ్డి లక్ష్మిరాజగోపాల్‌రెడ్డి అందిస్తారని తెలిపారు.అదేవిధంగా విద్యార్థులకు భవిష్యత్తులో చదువుకోవడానికి ఏవిధంగానైనా సహాయం అందించే గొప్పవ్యక్తి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు బెల్లంకొండ శేఖర్,మాస కృష్ణ,చిట్టిప్రోలు మహేష్,చండూరు మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు సోము లింగస్వామి,ఖలీలు, నాగరాజు,శ్రీను, సమీర్,విష్ణు,ప్రవీణ్,రాజు,నరేష్,సైదులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే తనయుడు పుట్టినరోజు వేడుకలు



చండూరు,16జూలై,ప్రభాతవార్త:

మునుగోడు శాసన సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తనయుడు సుశి ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలపర్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఎండి కోమటిరెడ్డి సంకీర్త్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బుధవారం చండూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మున్సిపల్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు.భారీ కేక్ కట్‌చేసి,పలువురికి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు,పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం,మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ దోటి సుజాత వెంకన్నయాదవ్,మాజీ సర్పంచులు కలిమికొండ పారిజాత జనార్దన్,నల్లగంటి మల్లేశం,కారింగు రామ్మూర్తి,గండూరి జనార్దన్, పున్నమి ధర్మేందర్,గజ్జల కృష్ణారెడ్డి,భూతరాజు వేణు,మహమ్మద్ ముజ్జు,కారింగు మల్లేష్,తదితరులు పాల్గొని సంకీర్త్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

చండూరు,16జూలై,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో నల్లగంటి కిరణ్ కుటుంబాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు పరామర్శించి 10వేల రూపాయల ఆర్థికసహాయం అందజేశారు. అనంతరం ఆదేవార్డులో ఎర్రజెల్ల కమలమ్మ మృతిచెందగా,వారి కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్,మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్,మాజీ సర్పంచులు కలిమికొండ పారిజాత జనార్దన్,నల్లగంటి మల్లేశం,పున్న ధర్మేందర్,గండూరి జనార్దన్,కారింగు రామ్మూర్తి,కల్లెట్ల మారయ్య,బూతరాజు దశరథ,గజ్జెల కృష్ణారెడ్డి,చరణ్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి జన్మదిన వేడుకలు



మునుగోడు జూలై 16 ప్రభాతవార్త

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనయుడు సుశి ఇన్ఫ్రా, మైనింగ్ లిమిటెడ్ కంపెనీ ఎండి కోమటిరెడ్డి సంకీర్త్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి ఘనంగా నిర్వహించారు. తదనంతరం యువజన కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని పేషెంట్లకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదపాక అంజయ్య, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, మాజీ యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పాల్వాయి జితేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్, నాయకులు చెరుకుపల్లి వెంకన్న, కుంభం చెన్నారెడ్డి, నకిరెకంటి యాదయ్య, పాలగోని ప్రకాష్ గౌడ్, ఎండి అన్వర్, తీర్పారి ఆంజనేయులు, జాల మణి, దుబ్బ ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ పై రైతులకు అవగాహన



మునుగోడు జూలై 16 ప్రభాత వార్త

మండలంలోని కల్వలపల్లి గ్రామంలో రైతుల కోసం నిర్వహించిన ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని బుధవారం చండూరు ఆర్డీవో వందనపు శ్రీదేవి సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ప్రతి భూ యజమాని రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి" అని సూచించారు. రిజిస్ట్రీ రైతులకు పూర్తి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. నరసింహా పాల్గొని, రైతులకు అవసరమైన సమాచారం అందించారు. రైతులు గడ్డిపల్లి నర్సి రెడ్డి, నరసింహచారి, సాగర్ల మల్లేష్, దేవయ్య, కరీం పాల్గొన్నారు.

## భాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



తరిగొప్పుల, జూలై 16 ప్రభాతవార్త :


తరిగొప్పుల మండలకేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కొయ్యడ సుశీల అనారోగ్యంతో ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న తన కూతురి 2009-10వ సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు భాదిత కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపి దశదిన కర్మ క్రతువు కోసం ఇరవై ఒక్క వేల నాలుగు వందల రూపాయలు ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఘన సన్మానం

ఎస్సీ వర్గీకరణ సాధనలో కేసుల ఉపసంహరణకు హామీ!!

మాదిగ హక్కుల దండోరా - ఎమ్మార్పీఎస్ సంయుక్తంగా మంత్రికి సన్మాన సభ

**చిట్యాల రూరల్, జూలై 16, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మరియు దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్‌చార్జిగా సేవలు అందిస్తున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు బుధవారం ఎమ్మార్పీఎస్ మరియు మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో సుప్రభాత్ హోటల్, హైదరాబాద్‌లో ఆత్మీయ సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ మంత్రికి శాలువా కప్పి, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో తొలిసారిగా ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న కార్యకర్తలపై నమోదైన కేసులను త్వరలోనే తెలంగాణ ఉద్యమకారుల కేసుల మాదిరిగా ఉపసంహరింప జేయించేందుకు ముఖ్యమంత్రితో చర్చించి తగిన చర్యలు తీసుకుంటానని అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా వెంకటేష్ మాదిగ, నల్గొండ జిల్లా అధ్యక్షులు ముదిగొండ వెంకటేశ్వర్లు, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ, నాయకులు ఎర్రోళ్ల భూపాల్, అందుగుల ఆనంద్, మంగి మహేష్, భువపాక శాంతి కుమార్, ఊదరి సైదులు తదితరులు పాల్గొన్నారు.






## వెలిమినేడు పీఏసీఎస్‌కు రూ. 3.16 లక్షల ప్రోత్సాహక చెక్కు అందజేత

**చిట్యాల రూరల్, జూలై 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో చిట్యాల మండలంలోని వెలిమినేడు పీఏసీఎస్ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కింద ఎంపిక కావడంతో వీటి కార్యకలాపాల నిమిత్తం రూ.3.16 లక్షల ప్రోత్సాహక చెక్కు అందజేసింది. తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కోఆపరేటివ్ యూనియన్ మరియు ఎన్సీడీసీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి సంబంధిత చెక్కును అందు కున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, గోదాముల అభివృద్ధి, విత్తనాల పంపిణీ, మార్కెటింగ్ విధా నాలను మరింత ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పీఏసీఎస్ లకు నగదు ప్రోత్సాహకాలను అందజేసిందన్నారు. దీంతో రైతులకు గుణాత్మక సేవలు మరింత వేగంగా అందుబాటులోకి రానున్నా యని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో డీసీవో పత్యానాయక్, సీఈవో రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంలో కనిపించని పశు వైద్యశాల అధికారుల పేర్లు

మందులు లేవని చిట్టీలు ప్రైవేటు మెడికల్ షాప్ కిరాస్తున్న వైనం






**ప్రభాతవార్త కేతేపల్లి జూలై 16** కేతేపల్లి మండల పరిధిలోని పశు వైద్యక అధికారి సమయపాలన పాటించడ లేదని, సమాచార హక్కు చట్టం నోటీసు బోర్డులో గత మూడు సంవత్సరాలుగా అధికారుల పేర్లు కనిపించడం లేదు, పశువులకు వర్షాకాలంలో జబ్బులు వస్తుండడంతో డాక్టర్కు ఫోన్ చేద్దామంటే నెంబర్ లేక ఇబ్బంది పడుతున్న కేతేపల్లి ప్రజలు, పశువులకు రోగాలు వచ్చాయని హాస్పిటల్ వస్తే మందులు లేవని డాక్టర్ చిట్టి రాసి బయటకి పంపిస్తు న్నాడు, ఇంటికొచ్చి పశువులకు వైద్యం చేసిన తర్వాత కూడా డబ్బులు వసూలు చేస్తున్నాడు, హాస్పటల్లో మందులు ఉన్నా కూడా లేవని ప్రైవేట్ మందులు రాస్తున్నాడు, నోటీసు బోర్డులో అధికారుల పేర్లు లేవని వార్త రిపోర్టర్ ప్రశ్నించగా నోటీస్ బోర్డ్ లో అధికారుల పేర్లుమేము రాయము మాకేం సంబంధం మేము ఎందుకు రాస్తాము అని మాకేం సంబంధం అని దురుసుగా ప్రవర్తించినాడు, మీరు ఇష్టం వచ్చినట్లు రాసుకోండి మీరు ఏం చేసుకుంటారో చేసుకోండని అని సమాధానం ఇచ్చినాడు, పశు వైద్యాధికారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నోటీస్ బోర్డులో అధికారుల పేర్లు రాయాలని సమయపాలన పాటించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## సమాచార హక్కు చట్టంలో కనిపించని అధికారుల పేర్లు

సమయపాలన పాటించని విద్యుత్ శాఖ అధికారులు....!!

కేతేపల్లి మండలం మొత్తంనిత్యం వెలుగుతున్న వీధిలైట్లు....!!





**ప్రభాత వార్త కేతేపల్లి జూలై16** కేతేపల్లి మండలం పరిధిలోని విద్యుత్ కార్యాలయంలో సమయపాలన పాటించలేదని విద్యుత్ అధికారులు, గత మూడు సంవత్సరాలుగా విద్యుత్ బిల్లులు చెల్లించేటప్పుడు మాత్రమే అధికారులు కనిపిస్తున్నారు, మిగతా టైంలో కనిపించరు, సమయపాలన పాటించాలని అని ప్రజలు చెప్తున్నారు, నిత్యం వెలుగుతున్న వీధిలైట్లు సంవత్సరం నుండి పట్టించుకున్న నాథుడే లేడు, అధికార యంత్రాంగం, గ్రామపంచాయతీ సిబ్బంది నిత్యం విద్యుత్ దీపాలు వెలగడంతో కాలనీ వాళ్ళు అధికారులదృష్టికి తీసుకుపోయిన కూడా పట్టించుకోవడంలేదని కాలనీ వాళ్ళు చెప్పున్నారు. కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తుందని దాని వలన ప్రభుత్వానికి నష్టాన్ని చేకూరుతుందని చెప్తున్నారు. నిత్య వీధిలైట్లు వెలగకుండా ఆన్ ఆఫ్ స్విచ్చు ఏర్పాటు చేయాలని కరెంటు వృధా కాకుండా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైనచర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మంచి ఆలోచనలతో ముందడుగు వేయాలి

**ప్రభాతవార్త నకిరేకల్ జూలై16**

ప్రముఖ మెజీషియన్ జి రామకృష్ణ మంచి ఆలోచనలు, ఆసక్తి, ఏకాగ్రతతో విద్యార్థులు ముందు కు వెళితే విజయాలు వరిస్తాయని ప్రముఖ మెజీషియన్, మోటివేషనల్, పర్సనాలిటీ డెవలప్మెంట్ స్పీకర్ జి. రామకృష్ణ చెప్పారు. నకిరేకల్ లోని లయన్స్ సెంటినియల్ క్లబ్ ఆధ్వర్యంలో శాస్త్ర పాఠశాల, న్యూ విజన్ పాఠశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, మెమరీ పవర్ పై నిర్వహించిన అవగాహన తరగతుల్లో మాట్లాడారు. తాము ఎందుకు చదవలేమని, తమకు ఎందుకు రాదని విద్యార్థులు తమకు తాము ప్రశ్నించుకొని, వాటిని సాధించి తీరాలన్న పట్టుదలతో కృషి చేయడం వల్ల సక్సెస్ అవుతారని చెప్పారు. ఉపాధ్యాయుడు తరగతి గదిలో చెప్పిన పాఠాన్ని 24 గంటల లోపు ఒకసారి రివిజన్ చేసుకుంటే ఆ పాఠ్యాంశంలోని అంశాలు గుర్తుండిపోతాయని, ఇది పరీక్షల్లోఉపయోగపడుతుందని రామకృష్ణ వివరించారు.ఒక సినిమాకు వెళ్తే అందులోని అంశాలన్నీ తర్వాత గుర్తుంటాయి, కానీ పాఠం గుర్తుండటం లేదన్న సమస్య చాలా మంది విద్యార్థుల్లో ఉంటుంది. సినిమాను ఏకాగ్రతతో చూడటం వల్ల అందులోని అంశాలు గుర్తుంటాయి. పాఠ్యాంశాల బోధనను మనం ఏకాగ్రత దృష్టితో వీక్షించి వినడం వల్ల పాఠ్యాంశాలు కూడా గుర్తుండిపోతాయని చెప్పారు, లయన్స్ క్లబ్ పూర్వ జోన్ చైర్మన్ రావిరాల అశోక్ మాట్లాడుతూ మెమరీ పవర్, జ్ఞాపకశక్తిపై మెజీషియన్ రామకృష్ణ వందలాది పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహిస్తున్నారని ఈయన సూచనల వల్ల విద్యార్థులు ఎందరో చదువుల్లో ముందుకెళ్తున్నారని చెప్పారు. రామకృష్ణ సేవలను ఈ ప్రాంత విద్యార్థులువినియోగించుకోవాలని అశోక్ కోరారు అధ్యక్షుడు లయన్ కందాల ప్రేమ్ నాథ్ రెడ్డి, చాటర్ ప్రెసిడెంట్ లయన్ యానాల రజనీకాంత్ రెడ్డి, లయన్ కందాల వెంకటరెడ్డి, లయన్ బూత్కూరి వెంకట్ రెడ్డి, యానాల రామ్ రెడ్డి మరియు లైన్ మిత్రులు. శాస్త్ర స్కూల్ ప్రిన్సిపాల్, న్యూ విజన్ స్కూల్ ప్రిన్సిపాల్ మరియు స్టాఫ్ పాల్గొన్నారు.



## మాతంగి యాదయ్య మృతికి మాజీ జెడ్పిటిసిల ఘన నివాళులు

**కట్టంగూర్, జూలై 16, ప్రభాతవార్త,**

కట్టంగూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన మాజీ విద్యా కమిటీ చైర్మన్ మాతంగి యాదయ్య మృతి చెందడంతో ఆయన మృతదేహానికి కట్టంగూర్ మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహులు వేరువేరుగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాతంగి యాదయ్య మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు చెరుకు యాదగిరి, మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, మండల నాయకులు మిట్టపల్లి శివ శంకర్, కొంపెల్లి యాదయ్య గౌడ్, ముక్కామల శేఖర్, గోశిక అంజన్ కుమార్, రెడ్డిపల్లి వీరస్వామి, బొడ్డుపల్లి సైదులు, పోగుల చంద్రయ్య, గాదగోని వెంకన్న గౌడ్, మేడి విజయ్, చిక్కుళ్ళ లింగయ్య, మద్దెల గణేష్, ఐతగోని సైదులు గౌడ్, మైనం అంబేద్కర్, మాతంగి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## వానలు పడాలని పూజలు

**చిట్యాల, జులై 16, ప్రభాతవార్త** వర్షాలు కురవాలని కోరుతూ స్థానిక ముత్యాలమ్మ గూడెం మహిళలు కప్పకాముడు పూజలు నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ వర్షాలు కురవాలని కప్పకాముడు ఆడారు. కొలను చెలిమి బాలమ్మ, మేకల రమణ, ఆగు సైదమ్మ, వరికుప్పల ఇంద్ర, కంభం పాటి శోభ, మునుగోటి అండాలు, మంగలి కోటమ్మ, కాలేరు పుష్ప, సైదారి, రజియా తదితరులున్నారు.



# నల్లగొండ తహసిల్దార్ కార్యాలయాన్ని అర్బన్, రూరల్‌గా విభజించాలి

పాలడుగు నాగార్జున సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డిమాండ్

**నల్గొండ రూరల్ జూలై 16, ప్రభాతవార్త:** నల్లగొండ అర్బన్ మరియు రూరల్ ప్రాంతాలలో జనాభా అధికంగా ఉండటంతో ప్రజలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో నల్లగొండ తహసిల్దార్ కార్యాలయాన్ని అర్బన్ మరియు రూరల్‌గా విభజించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ఈరోజు దొడ్డి కొమరయ్య భవనంలో సిపిఎం నల్లగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో నాగార్జున మాట్లాడుతూ, లక్షన్నర మందికి పైగా జనాభా ఉన్న నల్లగొండ మండలంలో వీఆర్వో, వీఆర్ఏల వ్యవస్థ లేకపోవడంతో కులం, ఆదాయం, జనన మరణ పత్రాలు, భూమి సమస్యల పరిష్కారానికి ప్రజలు రోజూ గంటల తరబడి క్యూలలో నిలబడి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో పాలకులు ఇచ్చే వాగ్దానాలు అమలవడం లేదని విమర్శించిన ఆయన, వెంటనే అర్బన్ మరియు రూరల్ మండలాలుగా విభజించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, నల్లగొండ – ముశంపల్లి – కనేకల్ –నల్గొండ నర్సింగ్ పట్ల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన 15 నెలలు గడిచినా పనులు పూర్తికాలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మరియు మంత్రి అయిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు శంకుస్థాపనలకే పరిమితం కాకుండా పనులను వేగంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నల్గొండ నియోజకవర్గంలోని ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించేందుకు చిన్న నీటి కాలువల ద్వారా ప్రతి ఎకరానికి నీరందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల జాబితాను తక్షణమే విడుదల చేయాలని, అర్హులైన పేదలకు ఇండ్లు లభించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు సౌకర్యం ఉన్నప్పటికీ, రోడ్ల పరిస్థితి బాగాలేక గ్రామాలకు బస్సులు నడవడం లేదని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని రోడ్లు, భవనాల మంత్రిని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు పోలే సత్యనారాయణ, జిల్లా అంజయ్య, బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.




## ఆదుకున్న వారే ప్రాణదాతలు ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు

నిరుపేద కుటుంబానికి చెందిన ఎల్ల సైదులు...!!

కిడ్నీలు చెడిపోయి వెంటిలేషన్ లో చికిత్స

**ప్రభాతవార్త నకిరేకల్ జూలై 16** కేతపల్లి జూలై 15 నిరుపేద కుటుంబంలో పుట్టి చికిత్స చేయించుకోవడానికి డబ్బులు లేక దయనీయ స్థితిలో ఉన్న కుటుంబం ఆదుకోవడానికి నా అనుకున్న వారు లేక ఆస్తి అమ్ముకొని చికిత్స చేయించుకుందామనుకున్నా సెంటు భూమిలేని దయనీయ నిస్సహాయ స్థితి నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపహాడ్ గ్రామానికి చెందిన ఎల్ల సైదులు వయసు 30 సంవత్సరాలు అతనికి భార్యతో పాటు కూతురు కుమారుడు చిన్నపిల్లలు నిత్యం కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తుండేవారు, ఇతని తల్లిదండ్రులు చిన్న వయసులోనే చనిపోయారు అయితే సంవత్సరం క్రితం కుమారుడు అనారోగ్యానికి గురై మృతి చెందాడు అదే సమయంలో తీవ్ర మనస్థాపానికి గురైన సైదులు అనారోగ్యానికి గురై నాడు సంవత్సర కాలంగా దాతలు చేసిన సహాయంతో కొంతమేర ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకున్న సైదులు ఆరోగ్య పరిస్థితి కుదుట పడలేదు రోజురోజుకు సైదులు ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో లివర్ తో పాటు కిడ్నీలు చెడిపోయాయి చికిత్స నిమిత్తం కొందరు వ్యక్తుల సహాయంతో నల్గొండలోని నవ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్



లో చేర్పించారు అతనికి ఉన్న చిన్న పాటి రేకుల ఇల్లు అమ్మి వైద్యం నిర్వహించారు కానీ పూర్తిస్థాయిలో సైదులు కోలుకోవా లంటే అక్కడ వైద్యులు ఆపరేషన్ చేయాలని అధిక మొత్తంలో డబ్బులు ఖర్చవుతున్నాయని చెప్పడంతో చేతిలో చిల్లిగవ్వలేని దిక్కు తోచని స్థితిలో ఆ కుటుంబం ఉంది నాయకులు ప్రజాప్రతినిధులు సైతం ఆదుకునే పరిస్థితిలో లేరు దా తలు ఎవరైనా ఆదరించి ఆదుకుంటే తప్ప బ్రతికే పరిస్థితిలేదు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సైదులు కుటుంబం గ్రామ ప్రజలు కోరుతున్నారు దాతలు సంప్రదించాల్సిన నెంబర్లు 9133593441,7794056092

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి గెలుపే లక్ష్యం

*కట్టంగూర్, జూలై 16, ప్రభాతవార్త,*



రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి బిజెపి కార్యకర్త పని చేయాలని బిజెపి జిల్లా నాయకులు గున్నాల నాగరాజు పిలుపునిచ్చారు. బుధవారం కట్టంగూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చెయ్యడంలో విఫలమైందన్నారు, గద్దెనెక్కాక తెడ్డు చూపినట్టు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. స్థానిక సంస్థలలో ఓట్లు అడిగే ముఖం లేక కొత్త కొత్త డ్రామాలు ఆడుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులైన నిరుపేదలకు ఇండ్లు ఇవ్వకుండా, ఇండ్లు ఉన్నవారిని, భూములు ఉన్నవారిని ఎంపిక చెయ్యడం ప్రజలు గమనిస్తున్నా రన్నారు. రానున్నది బిజెపి ప్రభుత్వమని, ,ప్రతి కార్యకర్త ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఐతగోని శివ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు బత్తిని నాగరాజు గౌడ్, పొన్న రమేష్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి కాడింగు శ్రవణ్, ఆవుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా బుచ్చిరెడ్డి


*డిండి, జూలై 16, ప్రభాతవార్త*



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)నల్లగొండ జిల్లా 23వ, మహాసభలు మంగళవారం దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్లో జరిగాయి. ఈ మహాసభలో డిండి మండలంలోని రహమంతాపూర్ గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి ని జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన తూం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కృషిచేస్తూ ప్రజల పక్షాన సమస్యల పరిష్కారం కోసం పాలక ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించెందుకు క్యాడర్ ను సిద్ధం చేస్తూ పార్టీ ఇచ్చే పిలుపులో భాగంగా కార్యక్రమాలను ద్విగ్విజయం చేయనున్నట్లు బుచ్చిరెడ్డి తెలిపారు. బుచ్చి రెడ్డి ఎన్నిక పట్ల హర్షం...సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుగా తూం బుచ్చిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల సిపిఐ డిండి మండల పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం శుభాకాంక్షలు తెలిపారు.

## పిచ్చిరెడ్డికి నివాళులు అర్పించిన చిరుమర్తి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూలై 16*



ఇటీవలి మృతి చెందిన నార్కెట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన అలుగుబెల్లి నాగిరెడ్డి తండ్రి అలుగుబెల్లి పిచ్చిరెడ్డి దశదిన కర్మ సందర్భంగా బుధవారం మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య పిచ్చిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యాన్ని కల్పించారు.

## నల్లగొండ వార్త

## తొరగల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు మాజీ సర్పంచ్ చేయూత

పాఠశాలకు రంగులు వేయడానికి

10,000 వేలు విరాళం అందజేత

**నల్గొండ రూరల్ జూలై 16, ప్రభాతవార్త:** నల్గొండ మండల పరిధిలోని



తొరగల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రంగులు వేయడానికి మాజీ సర్పంచ్ చిర్రబోయిన మాధవి యాదయ్య రూ. 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి కి బుధవారం పాఠశాల ఆవరణంలో అందజేశారు. ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు సహకరించాలని, మౌలిక వసతుల అభివృద్ధికి అందరూ చేయూతనివ్వాలని హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి కోరారు. పాఠశాల తరగతి గదులకు రంగులు వేయించడానికి మాజీ సర్పంచ్ పది వేలు విరాళం ఇవ్వడం అభినందనీయమని అన్నారు. మాజీ సర్పంచ్ చిర్రబోయిన మాధవి యాదయ్య మాట్లాడుతూ.. పాఠశాల బలోపేతానికి, మౌలిక సదుపాయాల కల్పనకు, అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పీఆర్సీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమల వెంకటేశం



**చిట్యాల రూరల్, జులై 16, ప్రభాతవార్త:** ఏళ్లుగా పెండింగ్లో ఉన్న పీఆర్సీ ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమల వెంకటేశం అన్నారు. బుధవారం చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు సభ్యత్వాలను అందజేసి మాట్లాడారు. సుదీర్ఘకాలంగా పరిష్కారం లేని విద్యారంగ సమస్యలను తొలగించాలంటే అందరూ సంఘటితంగా ఉద్యమంలో పాల్గొనాలని, చేరండి చేర్పించండి నినాదంతో యూటిఎఫ్ ముందుకు సాగుతోందన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఇతర సంఘాలతో కలిసి ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. పెండింగ్ డీఏలు, పీఆర్సీ, హెడ్‌మాస్టర్ ప్రమోషన్లు, బదిలీలు, సీపీఎస్ రద్దు వంటి ప్రధాన సమస్యలు పరిష్కరించాలంటే ఉపాధ్యాయ సంఘాలు ఒక్కటిగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు అరుణ, మండల అధ్యక్షులు ఏషమల్ల నాగయ్య, కార్యదర్శి గడగోజు సతీష్, యుటిఎఫ్ నాయకులు జానకి, రామలింగయ్య, రఘు, చంద్రశేఖర్, రాంమోహన్, డాక్టర్ వుప్పల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ప్రభుత్వ విప్ బీర్ల

*రాజాపేట జూలై 16 ప్రభాతవార్త*

రాజపేట మండలంలోని పలు గ్రామాలలో బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అభివృద్ధి సంక్షేమ పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గ్రామ పొలిమేర నుండి ప్రత్యేకంగా డబ్బు చప్పులతో బాణాసంచా కాల్చుకుంటూ ప్రజలు స్వాగతం పలుకుతూ మహిళలు నుదుట తిలకం దిద్ది మంగళహారతులతో గ్రామంలోకి ఆహ్వానించారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించే వ్యక్తిగా ఐలయ్య గుర్తింపు పొందారని ప్రభుత్వ పథకాలన్నీ అర్హులందరికీ అందెందుకు ఆయన చేస్తున్న కృషి వెలకట్టలేనిదని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేసి సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బీలయ్య తన ఆనందాన్ని ప్రజలతో పంచుకొని మాట్లాడారు. ఇల్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం అర్హులందరికీ రేషన్ కార్డులు సన్న బియ్యం పంపిణీ మహిళల చైతన్యం కోసం ప్రత్యేక ఆర్థిక బలోపేత కార్యక్రమాలు చేపట్టడం లాంటి అనేక పథకాలను ఆలేరు నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో అందిస్తున్నట్లు చెప్పారు. సమస్యల తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు బీర్ల ఐలయ్య వివరించారు. రాజపేట మండలం





పట్ల తనకెంతో అభిమానం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఇంద్రకర్ అనిత, ఎంపీడీవో నాగవేణి, ఎంపీ ఓ ఆవుల కిషన్, ఎంఈఓ చందా రమేష్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాడోత్ విఠల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగి పెంటయ్య గౌడ్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, నమిల కేదారి గౌడ్, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు మీడియా ఇన్చార్జి ఇంజ నరేష్, పాండవుల బస్వరాజ్, ఐలయ్య, అంకతి బాలయ్య, గౌటే లక్ష్మణ్, ఆడేపు శ్రీశైలం, బొంతు సుధాకర్, మాజీ ఎంపీపీ పులి సత్యనారాయణ, జూకంటి ప్రవీణ్ బత్తిని సుధాకర్, పాండరీ, రంగ నరేష్, మేడిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజపేట మండలంలో పిట్టలగూడెం గ్రామంలో సీసీ రోడ్డును , సోమారం గ్రామంలో ఎస్సి కమ్యూనిటిహాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన, బొందుగుల గ్రామంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాన, పారుపల్లి గ్రామంలో కురుమ సంఘం భవనం, పాటశాల ప్రహారిగోడ , సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు. కుర్రారం గ్రామంలో.. గ్రామ పంచాయతీ భవనం , పాఠశాల ప్రహారి గోడ , సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. జాల గ్రామంలో వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. కొత్తజాల గ్రామంలో సిసి రోడ్డును, సింగారం గ్రామంలో సిసి రోడ్డును, మల్లగూడెం అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పాముకుంట గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రాక సందర్భంగా గ్రామంలో సంబరాలు జరుపుకొని కృతజ్ఞతలు తెలిపారు.

## వాగ్దేవి పాఠశాలలో బోనాల ఉత్సవాలు

*హుజూర్ నగర్ టౌన్, జులై 16, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణంలోని వాగ్దేవి హైస్కూల్ లో తెలంగాణ పండగ అయిన బోనాల పండగ ఉత్సవాలు విద్యార్థులు, ఉపా ధ్యాయ బృందం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు తెలంగాణ బోనాల సంస్కృతిని ప్రతిబింబించేలా గ్రామ దేవతల, పోతురాజుల వేషధారణల విన్యాసాలతో చక్కగా అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల కర స్పాండెంట్ జాల జ్యోతి బాబు, ప్రిన్సిపల్ గంగాధర్ లు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన తెలంగాణలో ని సంస్కృతి, సంప్రదాయాలకు నెలవైన బోనాల సంబరాలు నిర్వహించి, పండుగ ప్రాధాన్యత తెలంగాణ సంస్కృతి ని తెలియ జేస్తున్నామన్నారు ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయినిలు నాగ



లక్ష్మి, ్రశ్మ, మోనిక, స్వతంత్ర, కళ్యా ణి, ఉపేంద్ర, గృహలక్ష్మీ ్రశ్మ, సునీత, పుష్ప, ఇంద్రజ, విద్యార్థులు తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# మేం ప్రకృతి ప్రేమికులం పుడమి నాయకులం
# యంగ్ ఎర్త్ లీడర్స్,స్కూల్ ఎర్త్ క్లబ్స్

*గరిడేపల్లి, జూలై 16, ప్రభాతవార్త :*

మేం ప్రకృతి ప్రేమికులం పుడమి నాయకులం, ఈ భూమిని నేలను, గాలిని, కలుషితం కాకుండా కాపాడుకుంటాం అని నూతనంగా ఎన్నికైన యంగ్ ఎర్త్ లీడర్స్, స్కూల్ ఎర్త్ క్లబ్ నాయకులు అన్నారు. బుధవారం గరిడేపల్లి మండల కేంద్రంలో గడ్డిపల్లి గ్రామం లోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మరియు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో పుడమి నాయకులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గడ్డిపల్లి ఆదర్శ పాఠశాల





ప్రిన్సిపాల్ డా. ప్రసన్న కుమారి పాల్గొని మాట్లాడుతూ పర్యావరణం లో అనేక రకాల మార్పులు జరుగుతున్న పట్టించుకునే వారే కరువయ్యారని, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఎన్నో రకాల కంపెనీలు వచ్చి పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. వీటి ద్వారా మానవ మనుగడే గతి తప్పిపోతుందని, మనం చాలా ప్రమాదకరమైన స్థితిలో ఉన్నామని తెలిపారు. రానున్న రోజుల్లో ఆక్సిజన్ కోసం యుద్ధాలు జరిగే అవకాశం ఉందని పర్యావరణాన్ని కాపాడుకొని ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. మొక్కలను పెంచడం పాఠశాల నుంచే ప్రారంభించాలని కోరారు. దీంతోపాటు మన గ్రామాన్ని గ్రీన్ విలేజ్ గా, గ్రీన్ పట్టణాలుగా తీర్చిదిద్ది భవిష్యత్ తరాలకు పచ్చదనాన్ని స్వచ్ఛమైన ఆక్సిజన్ ని అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం మదర్ ట్రీ డిక్లరేషన్ చేసి, బేస్ లైన్ సర్వే చేయడం జరిగిందన్నారు. నూతనంగా ఎన్నికైన పుడమి నాయకులు మా వంతుగా పాఠశాలలో, మా ఇళ్ళలో, మా చుట్టుపక్క ప్రదేశాలలో మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడటంలో కృషి చేస్తామని, ప్లాస్టిక్ నిషేధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి. నాగరాజు, విష్ణువర్ధన్, శ్రావణ్ కుమార్, శివకృష్ణ, మల్లికార్జున్ రెడ్డి, ప్రమీల, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ జిల్లా కోఆర్డినేటర్ మామిడి శంకరయ్య, కత్తి కోటయ్య, స్కూల్ ఎర్త్ క్లబ్, ఎంగ్ ఎర్త్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మి గణపతి హోమాలు, అభిషేకములు





*మేళ్లచెరువు జూలై 16 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఅరకల గణపతి దేవాలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీవి జయ గణపతి దేవాలయంలో బుధవారం శ్రీలక్ష్మిగణపతి హోమములు, పాలాభిషేకములు, సహస్రనామ అర్చనలు, మంగళ హారతులు, స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో పంచామృత అభిషేకములు, పారాయణములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తన లు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, స్వర్ణ యాజివెంకటనారాయణ, వామదేవ శివాచార్య, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సంగీత ప్రతిభాశాలి శ్రీశాకు ఘన సన్మానం





*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 16 ప్రభాతవార్త*

సంగీతంతోపాటు వివిధ భాషలలో ప్రావీణ్యత, కళ్లకు మాస్క్ ధరించి రెండు పియానోలను ఒకేసారి వాయించగల నేర్పరి అయిన ఊరె శ్రీశాను బుధవారం పట్టణంలోని టౌన్‌హాల్‌లో స్పందన నాట్యకళామండలి అధ్యక్షుడు కొట్టు లక్ష్మినారాయణ బాబు ఆధ్వర్యంలో పట్టణంలోని పలువురు ప్రముఖులు శా లువా, పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హుజూర్‌నగర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ ఆర్య వైశ్య ప్రముఖులు ఊరె వెంకయ్య కుమారుడు శ్రీనివాస్ స్వాతిల కుమార్తె అయిన శ్రీశ ఆస్ట్రేలియా దేశంలో జన్మించి చిన్నప్పటి నుంచే ప్రత్యేక ప్రతిభతో తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకోవడం ఆమె హుజూర్‌నగర్ ప్రాంతానికి చెందిన వారు కావడం ఎంతో గర్వకారణమన్నారు. ఆమె భక్తి, శాస్త్రీయ గీతాలు, సంగీతం, పియానో ప్రదర్శనలు ఎన్నో నిర్వహించి దేశవ్యాప్తంగా పేరు తెచ్చుకోవడం గొప్ప విషయమని పేర్కొన్నారు. సొంతంగా యూట్యూబ్ ఛానెల్ కలిగి ఉండి ఎంతో మంది ఫాలోవర్స్‌తో ఆమె ప్రతిభ పాటవాన్ని ప్రదర్శిస్తూ మరింత పేరు, ప్రఖ్యాతలు పొందాలని ఆశీర్వదిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్పందన నాట్యకళామండలి గౌరవ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ గొట్టె వెంకటరామయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పొలిశెట్టి లక్ష్మినర్సి ంహారావు, ఊరె వెంకయ్య, ధూళిపాల రామకృష్ణప్రసాద్, గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత గుంటి పిచ్చయ్య, గోపనబోయిన వెంకటేశ్వర్లు, ధర్మూరి వెంకటేశ్వర్లు, కంబాల శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, గోపు చెలీనమ్మ, తమ్మన సుజా త, సోమగాని రామన్న, కోలా శ్రీనివాస్, చిలకరాజు లింగయ్య, వేల్పుల మోష, గరైె శ్రీనివాస్, కొట్టు రాము, ఇందిరాల శ్రీనివాస్, పాలకూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఉద్యోగులకు క్రీడా పోటీలు

*హుజూర్ నగర్ టౌన్, జులై 16, ప్రభాత వార్త :*

మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళిక, స్వచ్ఛత కార్యక్రమ నిర్వహణలో భాగంగా మున్సిపల్ ఉద్యోగుల కి క్రికెట్, కబడ్డీ, టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు గ్రీన్ వుడ్, ఎన్ ఎస్ పి క్యాంపు పాఠశాలల విద్యార్థు లకు పర్యావరణం పరిశుభ్రత అనే అంశంపై చిత్ర లేఖన పోటీ నిర్వహించి మొదటి బహుమతి పొందిన ఎస్.కె. సఫియా తనీమ్ సిహెచ్ శ్రీకాంత్ లకు, ద్వితీయ బహుమతి పొందిన డి. నేహ శ్రీ, వివేక్ లకు బహుమతులు కమిషనర్ కే శ్రీనివాసరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమము లో గ్రీన్ వుడ్, ఎన్ ఎస్పి క్యాంపు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, శ్రీనివాసరెడ్డి, ఏవి కృ ష్ణారావు ,పుర పాలక సంఘ విభాగాధిపతు లు మెప్మా, ఆర్పిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా దరఖాస్తుల పరిశీలన

త్రిపురారం. ప్రభాతవార్త:

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి ( ఆర్ ఓ ఆర్ 2025) అమలులో భాగంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ముమ్మరంగా పరిశీలిస్తున్నట్లు తహసీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. బుధవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ మండలంలోని 16 రెవెన్యూ గ్రామాల్లో గత నెల 3 నుండి 16 వరకు నిర్వహించిన రెవిన్యూ సదస్సులలో వివిధ సమస్యలతో కూడిన 1359 దరఖాస్తులను స్వీకరించామని, వాటిని వివిధ కేటగిరీలుగా విభజించి అర్జీదారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. నిర్ణిత సమయంలోగా అర్జీదారులు తమ వద్ద ఉన్న ఆధారాలను తమ కార్యాలయంలో సమర్పించాలన్నారు. సుమారు 300 సాదా బైనా మా దరఖాస్తులు మినహా మిగిలిన పి ఓ టి, సర్వే నెంబర్ మిస్సింగ్, వర్గీకరణ తప్పు ల సవరణ లాంటి తదితర సమస్యల పరిష్కారం కొరకు పాత రికార్డుల ఆధారంగా ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. తదుపరి ఆదేశాల మేరకు ఏ స్థాయిలో పరిష్కారమయ్యే దరఖాస్తులు ఆ స్థాయిలోనే పరిష్కరించి భూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతామన్నారు. ఆమె వెంట నాయక్ తహసిల్దార్ ఓ. శ్రీదేవి, కల్పన, రమేష్ తదితరులున్నారు

## విద్యార్థినిలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

. త్రిపురారం. ప్రభాతవార్త:




ప్రభుత్వ మార్గ దర్శకాలమేరకు నిర్వాహకులు వ్యవహరించి విద్యార్థినిలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారి లీల అన్నారు. బుధవారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తహశీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, ఎంఈఓ రమావత్ రవి నాయక్ లతో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం అందించాలన్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె స్థానిక ఆదర్శ పాఠశాలను పరిశీలించి టెండర్ల ద్వారా సరఫరా అయిన పలు సరుకులు నాణ్యతను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన భోజనం మెనూ ప్రకారం అందించడంతోపాటు వారి మానసిక, శారీరక ఎదుగుదలకు క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని సందర్శించి సామాగ్రిని పరిశీలించారు. నిలువల రిజిస్టర్లు నమోదును తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ నిర్వాహకులు విద్యార్థి ని ల భద్రతతో పాటు, వారి వ్యక్తిగత పరిశుభ్రత, అందిస్తున్న బియ్యం సరుకులలో నాణ్యత ఉండేలా చూడాలన్నారు. విద్యార్థినిలకు సీజనల్ వ్యాధులు ప్రజల కుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆమె వెంట పాఠశాల ప్రిన్సిపల్ మలికంటి వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి విజయలక్ష్మి ్ర, భవిత ఐ ఈఆర్పీలు శ్రీనివాస్ జానీ పాషా తదితరులున్నారు.

## సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యునిగా జిల్లా యాదగిరి ఎంపిక

వేములపల్లి, జులై 16 ప్రభాతవార్త:



దేవరకొండ లో జరిగిన సిపిఐ 23 వ జిల్లా మహాసభలలో మండలానికి చెందిన జిల్లా యాదగిరి ని కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల సుదీర్ఘమైన ప్రయాణంలో అనేక ఆటు పోట్లను తట్టుకొని భూమికోసం భుక్తి కోసం పేదల పక్షాన నిలబడి నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూతున్నదని ,అలాంటి పార్టీలో జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలలో సిపిఐ పార్టీ పటిష్టత పెంచుతూ ప్రభుత్వాల పనితీరుపై ప్రజలలో అవగాహన కల్పిస్తామన్నారు.

## సహకారంతో అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే

మిర్యాలగూడ. జులై 16 ప్రభాతవార్త



నియోజకవర్గం లో మున్సిపాలిటీ తో పాటు గ్రామీణా ప్రాంతాలలో అధికారుల సమన్వయంతో అభివృద్ధి చేయనున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణం లోని మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం అధికారులతో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందే విధంగా అధికారులు పని చేయాలని అన్నారు. మున్సిపాలిటీ లో శానిటేషన్ ,వీధిదీపాలు ,డ్రైన్ ల పూడికలు , రోడ్ల వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి స్వచ్ఛ మిర్యాలగూడ గా తయారుచేయాలన్నారు. సాగర్ రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ పార్మర్లు తొలగించనున్నట్లు పేర్కొన్నారు .ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు వికలాంగులు , వితంతువులు ధరఖాస్తు చేసుకొవాలని కోరారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం ఉంటుందని తెలిపారు. రేషన్ కార్డులు అధికంగా ఉన్న గ్రామాల లో నూతన రేషన్ షాపులు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు .ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి బుధ , శని వారాల లో ప్రజావాణి తరహాలో ధరఖాస్తులు స్వీకరించి పరిష్కారిస్తామన్నారు. ఈ సమవేశంలో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ , డిఎస్పీ రాజశేఖర్ రాజు , కమీషనర్ శ్రీనివాస్ , డి.ఇ. ఇ వెంకన్న తదితరులు పాల్గొన్నారు .

## అధిక వడ్డీ ఆశ చూపి మోసం చేసిన నిందితుల అరెస్టు

మిర్యాలగూడ, జులై 16 ప్రభాతవార్త



అధిక వడ్డీ పేరుతో డబ్బులు డిపాజిట్ చేసుకొని మోసం చేసిన ఇద్దరు నిందితులను మిర్యాలగూడ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డుకి చెందిన బండి సంధ్య, సుందర్ నగర్ కు చెందిన అవిరెండ్ల అఖిల్ లు గత కొంతకాలంగా పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అధిక వడ్డీ ఆశ చూపి సుమారు రూ. 32 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు తెలిపారు. అట్టి డబ్బును తన సొంత అవసరాలకు ఉపయోగించుకొని బాధితులకు ఇవ్వకుండా మోసం చేసే ప్రయత్నం చేసినట్లు పేర్కొన్నారు. బాధితులు ఒత్తిడి చేయడంతో ఫ్రెండ్స్ లక్కీ డ్రా పేరుతో మరొక కొత్త స్కీమును తీసుకువచ్చి నెలకు రూ. 1000 చొప్పున జమ చేస్తే విలువైన బహుమతులు అందజేస్తామని నమ్మ బలికినట్లు డి.ఎస్.పి అన్నారు. ఉద్దేశపూర్వకంగా అమాయకులను అధిక వడ్డీ చూపి మోసం చేసినందుకు బాధితుల ఫిర్యాదు మేరకు రెండు రకాల కేసులు నమోదు చేసుకొని అరెస్టు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మిర్యాలగూడ పరిసర ప్రాంత ప్రజలు అధిక వడ్డీకి ఆశపడి మోసపోవద్దని సూచించారు. అధిక వడ్డీ పేరుతో మోసపోయిన బాధితులు ఎవరైనా ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐలు సోమ నరసయ్య, మోతిరామ్, ఎస్ఐ సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ వార్త

## మాడుగులపల్లి తహసీల్దార్ గా సరోజ పావని

మాడుగులపల్లి, జులై 16ప్రభాతవార్త



నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన సరోజ పావని, ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ సురేష్ కుమార్ బదిలీపై మిర్యాలగూడ కు వెళ్లగా, మాడుగులపల్లి మండలానికి పావని ని, నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారిచేయగా, బుధవారం బాధ్యతలు స్వీకరించినట్లు తహసీల్దార్ పావని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు లోబడి, రైతులకు, మండల ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిస్కారానికి కృషచేస్తానని మాట్లాడారు.

## విద్యార్థినిలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.

మిర్యాలగూడ. జులై 16 ప్రభాతవార్త:



విద్యార్థులు విద్యార్థి దశలోనే చదువు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని షీ టీం ఏఎస్ఐ తబి త అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని ఆలగడప శివార్ లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె బాలికలకు ఈవ్ టిజింగ్, బాల్యవివాహాలు, చిన్నారులు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అవగాహన కల్పించారు. చట్టాలపై అప్రమత్తతో కూడిన అవగాహనతో ఇలాంటి ప్రమాదాల నుండి బయటపడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణి జి,పార్వతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్ లను రద్దు చేయాలి:

మిర్యాలగూడ. జులై 16 ప్రభాతవార్త:

సంఘటిత, అసంఘటితరంగా కార్మికుల హక్కులను హరించే కేంద్ర ప్రభుత్వ నాలుగు లేబర్ కోడ్ ల ను వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. దేవరకొండ లో నిర్వహించిన పార్టీ 23వ జిల్లా మహాసభలలో జిల్లా కార్యవర్గ సభ్యులుగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆయన బుధవారం స్థానికంగా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారఎజెండానే సిపిఐ లక్ష ్యమని అందుకు అందరి సహకారంతో ప్రజా పోరాటాలు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల మీద తెచ్చిన మూడు నల్లా చట్టాలను పూర్తిస్థాయిలో ఉపసంహ రించుకోవాలని, ఉపాధి హామీ పథకంలో 200 దినాలు కల్పించడంతోపాటు, కూలీలకు కనీసం 500 రూపాయల కనీస వేతనం చెల్లించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇం డ్లు, రేషన్ కార్డులు అందించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా భాగస్వామ్యంతో నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. జిల్లా సమితి సభ్యులుగా రామలింగం..... భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) జిల్లా సమితి కార్యవర్గ సభ్యులుగా అంజనపల్లి రామలింగం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతలను ప్రజా భాగస్వామ్యతో సక్రమంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొంతి రెడ్డి

*నేరేడుచర్ల జూలై 16 ప్రభాతవార్త*



జాతీయ మానవ హక్కుల కమిటీ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నేరేడుచర్లకు చెందిన దొంతి రెడ్డి వెంకటరమణారెడ్డిని జాతీయ చైర్మన్ డాక్టర్ మహ్మద్ యాసిన్ ఆదేశానుసారం రాష్ట్ర చైర్మన్ బద్దిబడిగ శ్రీనివాస్ రెడ్డి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు, నల్గొండ జిల్లా చైర్మన్ వట్టికూట్టి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ వెంకటరమణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిఇచ్చిన బాధ్యతను సంస్థ విధివిధానాల ప్రకారం విధులు నిర్వహిస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా రెడ్డి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ సంస్థ కోసం బాధ్యతగా పనిచేస్తానని మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు, ప్రముఖ విద్యావేత్తగా ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితుడైన వెంకట్ రమణారెడ్డి మానవ హక్కుల కమిటీ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడం పట్ల పరిసర ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

## దారిలేని పాఠశాలను పరిశీలించిన తహసిల్దార్



*నేరేడుచర్ల జూలై 16 ప్రభాతవార్త*

నేరేడు చర్ల మున్సిపాలిటీ పరిధిలోని నరసయ్య గూడెం గ్రామంలో దారిలేని ప్రాథమిక పాఠశాలను బుధవారం తహసిల్దార్ సురగి సైదులు పరిశీలించారు, ఈ పాఠశాలకు భవనం ఉన్నప్పటికీ దారి లేకపోవడంతో పాఠశాల భవనాన్ని వినియోగించుకోలేక అరకొర వసతులతో అద్దె గదిలో నిర్వహిస్తున్నారు, దీంతో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు ఈ విషయాన్ని గ్రామస్తులు తహసిల్దార్ దృష్టికి తేగ పరిశీలించారు, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తాహసిల్దార్ పేర్కొన్నారు

## సాగర్ ఎడమ కాలువకు నీటిని వెంటనే విడుదల చేయాలి

*..`నేరేడుచర్ల జులై 16 ప్రభాతవార్త*




నాగార్జునసాగర్ ప్రాజెక్టు లోకి సాగు కు సరిపోను నీరు చేరినందునసాగర్ ఆయకట్టుకు వెంటనే సాగునీరు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా మాజీ సహాయ కార్యదర్శి సుంకర క్రాంతి కుమార్ బుధవారం డిమాండ్ చేశారు, ఎగువ నుంచి వస్తున్న నీటితో సాగర్ ఇప్పటికే నిండు కుండను తలపిస్తుండడంతో రైతులు ఆనందోత్సా హాలలో ఉండగా ఇప్పటివరకు నీరు విడుదల కాకపో వడంతో ఇప్పటికే బోర్లు బావులు ఆధారంగా నార్లు పోసుకున్న రైతులు,నాటుకుసమాయత్త మవుతున్న రైతులునీరు సరిపోక ఇబ్బందులు పడుతున్నారని, బోర్ల. బావుల నీరు సరిపోకుంటే నాటు వేస్తే పొలం ఎండిపోతుందని ఆందోళనలో ఉన్నందున వెంటనే సాగర్ ఆయకట్టు ఎడమ కాల ద్వారా పూర్తిస్థాయిలో నీటిని అందించి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు

## పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం

*నేరేడుచర్ల జూలై 16 ప్రభాత వార్త*

పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుందని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు, బుధవారం 10వ వార్డులో నిర్వహించిన కార్యక్రమాల్లో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గృహాలతో పాటు పరిసర ప్రాంతాల ను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, అనంతరంచింతల బజార్ ఏరియా యందు డెంగ్యూమలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రైడే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు, మురుగు కాల్వలు పూడికలు తీయించారు ,పట్టణ పరిధిలోని నిరుపేద మహిళలను గుర్తించి సమ భావన సంఘాలు విధి వ్యాపారులు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు, నల్లా కనెక్షన్ ఆన్లైన్ కానీ ఇండ్లను గుర్తించారు ,పట్టణ పరిధిలో ట్రేడ్ లైసెన్స్ ఆన్లైన్ చేయించుకోని వ్యాపార సముదాయాలను గుర్తించి వారి చేత ట్రేడ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేయించుటకు గాను స్పెషల్ డ్రైవ్ చేపట్టారు,మురుగు కాల్వల వెంట గడ్డి పెరుగకుండా గడ్డి మందు దోమలు పెరుగకుండా దోమల మందు స్ప్రే చేయించారు, కార్యాలయ అధికారులు మెప్మా ఆర్ పి లు ప్రజా ప్రతినిధులు సమభావన సభ్యులు వార్డు ప్రజలు పాల్గొన్నారు

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 16 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని 19వ వార్డుకు చెందిన జాలా సరితకు, వల్లపుదాసు ఆరాధ్య, వల్లపుదాసు రమేష్‌లకు సిఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.24 వేలు, రూ.25 వేలు, రూ.25 వేల చెక్కులను కాంగ్రెస్ నాయకులు, వార్డ్ ఇంఛార్జ్,గౌడ సొసైటి చైర్మన్ వల్లపుదాసు కృష్ణగౌడ్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కె.సైదా, మాజీ కౌన్సిలర్ వల్లపుదాసు ఎల్లమ్మ వెంకటేశ్వర్లు బుధవారం వార్డులో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు మెరుగైన కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స కోసం ఆర్థికంగా అధిక మొత్తం చెల్లించలేని వారికి ప్రభుత్వం సిఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందన్నారు. వార్డు అభివృద్ధికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో అనేక అభివృద్ధికార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం



*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 16 ప్రభాతవార్త*

ఉపాధ్యాయ సమస్యలపై పిఆర్‌టియు రాజీలేని పోరాటాలు చేస్తుందని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్‌లు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఎన్‌ఎస్‌పి క్యాంప్ జిల్లా పరిషత్ పాఠశాలలో పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహి ంచి వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను త్వరగా ప్రభుత్వం అం దించే విధంగా కృషి చేయడంతోపాటు సిపిఎస్ రద్దు, హెల్త్ స్కీం అందుబాటులోకి తీసుకురావడానికి శాయశక్తులా ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్ష, కార్యదర్శులు వేముల శ్రీనివాస్,అంకతి శ్రీనివాస్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ,హెచ్‌ఎం బీరెల్లి శ్రీనివాస రెడ్డి, నాయకులు సిరికొండ వెంకటప్పయ్య,కొప్పుల బ్రహ్మారెడ్డి,పోరెడ్డి వెంకటరెడ్డి,భవాని, జయమ్మ, పతంజలిశాస్త్రి,కర్నె వెంకటేశ్వరరావు, కెవి.సత్యనారాయ ణ,డి.రవి, ప్రియాంక,అనూష,నాగలత పాల్గొన్నారు.

## పశువుల ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించాలి

*హుజూర్ నగర్ టౌన్, జూలై 16, ప్రభాత వార్త :*

పట్టణంలోని పశువుల ఆసుపత్రి లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరిం చాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధ వారం పట్టణంలోని పశు వైద్య శాల వద్ద సిపిఎం పార్టీ ఆధ్వ ర్యం లో ధర్నా నిర్వహించి అనంతరం వైద్యాధికారి శ్యామ్ సుందర్ రెడ్డి కి వినతిపత్రం అందించా రు. అనంతరం ఆయన మాట్లా డుతూ పట్టణం లో వ్యవసాయ రైతుల పశు సంపద పెరుగు తుందని, గొర్రెలు, మేకలు, కోళ్లు ఆవులు, గేదెలు ఉన్న ఎంతో మంది రైతుల కుటుంబాలకు అవి జీవనాధారంగా వున్నా యని తెలిపారు. వారి పశువు లకు పెంపుడు జంతువులకు ఏవైనా జబ్బులు వస్తే పశువుల వైద్యశాలకు వెళ్తే రెగ్యులర్ డాక్టర్ లేక ఇబ్బందులు పడుతు న్నారని పేర్కొన్నారు. ఇద్దరు డాక్టర్లు, ముగ్గురు కాంపౌండర్ లు ఉండాల్సిన ఈ వైద్యశాల లో సరైన సిబ్బంది లేరని, చికి త్స నిమిత్తం వచ్చే మూగజీవా లకు మందులు లేవని వైద్య సిబ్బంది చెబుతూ చిటీలు రాసి బయట కు పంపించి తెప్పిస్తు న్నారని ఆరోపించారు. వెంటనే పశు వైద్యశాలలో పూర్తిస్థాయి లో డాక్టర్, సిబ్బంది తోపాటు చికి త్స కు అవసరమైన అన్ని రకాల మెడిసిన్ అందుబాటు లో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశం వెంకటనారాయణ, రైతు సంఘం పట్టణ కార్యదర్శి రేపాకుల మురళి, నాయకులు తుమ్మ కొమ్మ యోన, చిన్నం వీరమల్లు, రేపాకుల వీరస్వామి, శీలం వెంకన్న, చింతకాయల మల్లయ్య, శీలం సాంబయ్య, చిక్కుల లింగయ్య, యల్లావుల లింగయ్య, చక్రాల అంజయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ గిరిజన పాఠశాలలో నీరు లేక విద్యార్థుల ధర్నా



*మేళ్లచెరువు జూలై 16 ప్రభాతవార్త*

స్థానిక ప్రభుత్వ గిరిజన సాంఘిక సంక్షేమ పాఠశాలలో నీరు లేక ఇంకా అనేక అసౌకర్యములతో ఇబ్బంది పడుతున్న విద్యార్థులు బుధవారం ధర్నా, నిర సనలు కార్యక్రమాలు నిర్వహించారు. పోలీసులు జోక్యం చేసుకొని విద్యార్థులకు నచ్చజెప్పి ధర్నాను విరమింపజేయించారు. తదుపరి జిల్లా అధికారి ఆర్‌సీ వో బలరామ్ పాఠశాలకు చేరుకున్నారు. విద్యార్థుల సమస్యలు, అసౌకర్యాలు, బాధలు తెలుసుకున్నారు. విద్యార్థులందరికీ అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



*మేళ్లచెరువు జూలై 16 ప్రభాతవార్త*

మండలంలోని రామాపురంలో బుధవారం జరిగిన సిమెంట్ పరిశ్రమల కార్మికుల సభలో సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు, సిపిఎం మండలకార్యదర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమలలో పనిచేసే కాంట్రాక్టర్ల పరిధిలోగల కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ .26 వేలు ఇవ్వాలని, విద్య, వైద్యం సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్మికుల సమస్యల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ఈ సభలో శీలం శ్రీను,లక్ష్మ య్య,తీగల శ్రీను,అంకారావు, నాగేశ్వరరావు,అజాముద్దీన పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం

*నేరేడుచర్ల జూలై 16 ప్రభాతవార్త*



రైతులకు మెరుగైన సేవలందించడమే మార్కెట్ కమిటీ లక్ష్యమని నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు అన్నారు, ఆమె బుధవారం నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలో మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ రైతులు ప్రభుత్వము, మార్కెట్ కమిటీ కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, దాచారం పరిసర ప్రాంత రైతులు పశుపోషకులు పాల్గొని పశువులకు చికిత్స చేయించారు,ఈకార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి టి. సన్నీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్ రెడ్డి మార్కెట్ కమిటీ సభ్యులు అనిరెడ్డి మధుసూధన్ రెడ్డి దండ సంజీవ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు రంగా రెడ్డి రైతులు కేశిడి నర్సిరెడ్డి పెరుమాళ్ల శ్రీనివాస్ వంగాల లక్ష్మయ్య కేశిడి వెంకట్ రెడ్డిగోవిందు అన్నపురెడ్డి వెంకట్ రెడ్డిపశు వైద్యులుజంపాల నరేశ్ నీలాల శ్రీకాంత్ వెంకన్న మార్కెట్ కమిటీ సిబ్బంది గోపాల మిత్ర సభ్యులు మెరుగు రామయ్య గుండెబోయిన భాస్కర్ దేవాన్ సభ్యులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల ఇసుక రవాణాకు ఇబ్బందులు

*రాజాపేట, జూలై 16 (ప్రభాతవార్త)*

రాజపేట మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక రవాణాకు అడ్డంకులు వస్తున్నాయని రేణిగుంట గ్రామానికి చెందిన దయ్యాల మల్లేష్ ఆరోపించారు. బుధవారం ఆయన వివరాలు చెబుతూ తహసిల్దార్ కార్యాలయంలో లంచం ఇస్తేనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఇసుక అనుమతి ఇస్తున్నట్లు ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించాలని కోరారు.

## ఎం ఎస్ ఎం ఈ లు ర్యాంపు ప్రాజెక్టు ద్వారా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



*ఆలేరు జూలై 16 (ప్రభాతవార్త)*

ఎం ఎస్ ఎం ఈ లు ర్యాంపు ప్రాజెక్టు ద్వారా ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఈడీసీ మేనేజర్ కుమ్మరి కుంట్ల రంజిత్ కుమార్ అన్నారు బుధవారం కేంద్ర ప్రభుత్వం సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి తీసుకొచ్చిన రైసింగ్ అక్సల రేటింగ్ ఎం ఎస్ ఎం ఈ పెర్ఫార్మన్స్ ప్రాజెక్టు గురించి ఆలేరు గ్రామపంచాయతీ కార్యదర్శులకు మండల అధికారులకు ఎంపీడీవో అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాలు ఉన్న నిరుద్యోగులు డీట్ నమోదు చేసుకొని ఉద్యోగ అవకాశాలను పొందాలని కోరారుఈ కార్యక్రమంలో ఎంపీడీఓ. సత్య ఆంజనేయ ప్రసాద్, ఎంపీ ఓ అరుణ కుమారి, ఏ పి ఓ, ,మండల అధికారులు , మండల మహిళా అధ్యక్షురాలు , ఈడీసీ అసిస్టెంట్ మేనేజర్ మహేష్ మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ ఎన్నిక.

*...ఆలేరు జూలై 16 (ప్రభాతవార్త)*



తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ నియోజకవర్గం మాజీ రేగు బాల్ నరసయ్య అధ్యక్షతన , నియోజకవర్గం ఎన్నికల అధికారిగా జేరిపోతుల కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన మండల అధ్యక్షులుగా మల్ రెడ్డి సాంబిరెడ్డి ,ప్రధాన కార్యదర్శిగా కొంతం సిద్దార్థ పట్టణ పార్టీ అధ్యక్షులుగా రాచర్ల నర్సింహులు ప్రధాన కార్యదర్శిగా వడ్డెమాన్ వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ. స్థానిక సంస్థల గత ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగ సంతోష్, వాసాల బిక్షపతి, కుడికాల రాజీవ్, గరికపాటి మంగయ్య పాల్గొన్నారు.

## ముగిసిన చండీ కుబేర పాశుపతయాగం

*రాజాపేట, జూలై 16 (ప్రభాతవార్త)*

హైదరాబాదులో జరిగిన మూడు రోజుల యోగంలో యాదాద్రి భువనగిరి జిల్లా ధూప దీప నైవేద్యం సంఘం అధ్యక్షులు రాజపేటకు చెందిన చలివేదుల రాజేశ్వర్ శర్మ ప్రశంసా పత్రం అందుకున్నారు. రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా హైదరాబాద్ కాచిగూడ తులిప్ భవన్ లో నిర్వహిస్తున్న పాశుపత యాగం బుధవారం అత్యంత వైభవంగా మహా పూర్ణాహుతితో ముగిసింది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అర్చకులు అధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణా రాష్ట్రం అభివృద్ధిపథం లో కొనసాగాలని రాష్ట్రంలో దుర్భిక్షం పోయి సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షి స్తూ ప్రభుత్వ పెద్దలను ఆశీర్వదించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సముద్రాల వేణుగోపాలచారి మాట్లాడుతూ ధూప దీప నైవేద్య అర్చకుల న్యాయమైన కోర్కెలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మూడు రోజుల యాగంలో సేవలందించిన అర్చకులకు ప్రశంసా పత్రాలు రాష్ట్ర అధ్యక్షులు దౌలతాబాదు వాసుదేవశర్మ అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తిరునగరి వెంకటాద్రి స్వామి, అన్నావజ్జల ప్రసాద్ శర్మ , రాష్ట్ర కన్వీనర్ హరికీర్తి అమరేశ్వరశర్మ, శ్రీరంగం గోపాల కృష్ణ, మహిళా కన్వీనర్ విశాలాక్షి , రాష్ట్ర సహాయ కార్యదర్శి జ్యోషి పవన్ శర్మ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు చలివేదుల రాజేశ్వర్ శర్మ, ప్రధాన కార్యదర్శి చందోజు శివకుమారాచార్యులు, కోశాధికారి అమ లేశ్వర్, మాజీ జిల్లా

## పుణ్యక్షేత్రాలకు దర్శనానికి వెళ్లిన రాజపేట పాడి రైతులు



*రాజపేట, జూలై 16 (ప్రభాతవార్త)*

రాజాపేట పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘము పాడి రైతులు చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం కొమురవెల్లి, కొండపోచమ్మ దేవస్థానాలకు బయలుదేరారు.. ఈ సందర్భంగా చైర్మన్ సంధిల భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ పాడి రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని కొండపోచమ్మ తల్లి దయ, కొమురవెల్లి మల్లికార్జున స్వామి దీవెనలు రైతు కుటుంబాలకు ఉండాలని.. రైతులంతా సోదర భావంతో మెలగాలని తెలిపారు. ప్రత్యేక వాహనంలో బయలుదేరారు. సొసైటీ డైరెక్టర్లు కోయ యాదగిరి, మంచాల స్వరూప, మేక రమేష్, మేక మల్లేష్, చలమలపల్లి నాగరాజ్, అమ్ముపురం ఐలయ్య, చిగుల సిద్దులు, రేగు అనిల్, బిళ్ళకుదురు కృష్ణ, పాడి రైతులు యాత్రలో పాల్గొన్నారు.

## పుట్టగూడెం తండా స్కూల్ భవనం మంజూరుకై వినతి

*రాజాపేట జూలై 16 (ప్రభాతవార్త)*



గిరిజన తండా పుట్టగూడెంలో నూతన పాఠశాల భవన నిర్మాణం చేపట్టాలని కోరుతూ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాంజీ నాయక్ బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంఈఓ. చందా రమేష్ లకు వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేకపోవడం ప్రస్తుతం ఉన్న పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండడం కారణంగా పిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నట్లు రాంజీ నాయక్ తెలుపగా సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య త్వరలోనే పుట్టగూడెం పాఠశాలకు నూతన భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సుశీలమ్మ అవార్డు అందుకున్న శోభారాణి

*రాజాపేట, జూలై 16 (ప్రభాతవార్త)*




రాజపేట మండల కేంద్రానికి చెందిన పబ్బోజు రాధమ్మ కూతురు పబ్బోజు శోభారాణి గాన కోకిల పి. సుశీలమ్మ అవార్డును అందుకున్నారు. బుధవారం ఆమె తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ త్యాగరాజ గాన సభలో త్రివేణి సంగమం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆధ్యాత్మిక, భక్తి,ఇతర సినిమా పాటలను వివిధ వేదికలపై పాడుతూ అనేకమంది ప్రశంసలు అందుకున్న శోభారానికి గాన కోకిల పి. సుశీలమ్మ అవార్డు వరించింది. అవార్డు అందుకోవడం తనకెంతో సంతోషంగా ఉందని కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో దైవజ్ఞ శర్మ,సినీ పరిశ్రమకు సంబంధించిన కవులు, కళాకారులు, దర్శకులు, నటులు, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు. అవార్డు అందుకున్న శోభారానికి రాజాపేట ప్రముఖ వ్యాపారి, దాత, సేవా తత్పరులు మార్త జగదీష్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## కొనసాగుతున్న సర్వే పనులు

*తుర్కపల్లి, జూలై 16 (ప్రభాత వార్త)*



తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో ఆదివారం రిజర్వాయర్ సర్వే పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ దేశ నాయక్ మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక మంలో డిప్యూటీ ఈ ఈ కవిత, డి ఈ రూపులా , ఏ ఈ ఈ లు అంజి మున్సీసా, అంబికా, లావణ్య, మధునాథ్, సర్వేయర్లు దేవా నాయక్, కనకయ్య ,శ్రీనివాస్, కాంట్రాక్టర్ గణేష్, ఆర్ ఐ జహంగీర్, ఎస్సై తక్యుద్దీన్ ,పోలీసులు పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట వార్త



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

*తుర్కపల్లి, జూలై 16 (ప్రభాతవార్త)*



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి సహకారంతో మంజూరైన 60,000 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బిల్యా నాయక్ తండాకు చెందిన భూక్య రమేష్ కు కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం పొంది కోరుకున్న బాధిత కుటుంబానికి ఆర్టిఐ కమీషనర్ సహకారంతో చెక్కును అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధికార ప్రతినిధి కోట సురేష్, బండారి శ్రీను, పిడుగు రమేష్ పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ఆర్థిక సాయం

*రాజాపేట, జూలై 16 (ప్రభాతవార్త)*



రాజాపేట మండలంలోని జాల గ్రామానికి చెందిన ఎండి ఇస్మాయిల్ ఇటీవలే మృతి చెందగా బుధవారం విషయం తెలుసుకున్న జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొన్యాల మల్లారెడ్డి, కొన్యాల పరమేశ్వర్ రెడ్డి, గుర్రాల బాల కనకయ్య, బీకాం సింగ్, కొన్యాల నరసింహారెడ్డి, కొల్లూరి మల్లయ్య, కొల్లూరు రాములు, గుర్రాల సాయి మల్లయ్య, మొగిలి చంద్రయ్య, కొల్లూరి నరేష్, గుర్రాల గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాలం మైసమ్మ ఫౌండేషన్ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. గ్రామస్తులు అభినందించారు.

## గ్రామపంచాయతీకి కంప్యూటర్ బహుకరణ

*రాజాపేట, జూలై 16 (ప్రభాతవార్త)*



రాజాపేట మండలం లోని సోమారం గ్రామపంచాయతీ కార్యాలయానికి వివిధ అవసరాల నిమిత్తం కంప్యూటర్ అవసరమని గ్రామపంచాయతీ కార్యదర్శి మోనిక గ్రామానికి చెందిన చిన్నం బాలరాజు విన్నపం మేరకు బుధవారం హైదరాబాదుకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కేశబోయిన నరేష్ కుమార్ , ధీరజ్ కంప్యూటర్ బహుకరించారు. ఈ సందర్భంగా సుమారు రూ. 50వేలు విలువ గల కంప్యూటర్ గ్రామపంచాయతీ కార్యదర్శి మోనికకు గ్రామ ప్రత్యేక అధికారి భాస్కర్ కు అందజేశారు. కంప్యూటర్ బహుకరించిన దాత కేశబోయిన నరేష్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బండ నరేష్, చిన్నం సంపత్ కుమార్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి కోర్టులో సిబ్బందిని నియమించాలి

*తుంగతుర్తి . జులై 16. పభాతవార్త*

జూనియర్ సివిల్ కోర్టులో సిబ్బంది పూర్తిస్థాయిలో లేక కక్షి దారులు, న్యాయవాదులు ఇబ్బందులు పడుతున్నారని తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞాన సుందర్ అన్నారు. బుధవారం సూర్యాపేటలో ప్రిన్సిపాల్ జడ్జికి వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ తుంగతుర్తి కోర్టులో జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఏడు ఉండగా ఒక్కరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. అలాగే మూడు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టులు ఉండగా వారిలో ఒకరిని నియమించారు ఆ ఒక్కరు కూడా డిప్యూటేషన్ పై జిల్లా కోర్టుకు పంపించారు. కోర్టులో ఐదుగురు అటెండర్లు ఉండవలసి ఉండగా జీనలుగురిని నియమించారు. వీరిలో ఒకరిని సబ్ కోర్టుకు డిప్యూటేషన్ పై పంపించారు. టైపిస్టులు ఇద్దరు ఉండవలసి ఉండగా ఒకరు మాత్రమే పనిచేస్తున్నారు. ఒకటి ఖాళీగా ఉన్నది. ఒక స్టెనో ఉండగా వారిని డిప్యూటేషన్ పై జిల్లా కోర్టుకు పంపించారు. అలాగే కోర్టులో కాపిస్టు ,ఎగ్జామినర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి ఖాళీగా ఉన్న



పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిప్యూటేషన్ రద్దుచేసి తిరిగి వారిని తుంగతుర్తి జూనియర్ కోర్టుకు పంపించగలరని మనవి చేయుచున్నాము లేని పక్షంలో పది రోజుల తర్వాత మా న్యాయమైన సమస్యల పరిష్కారం కాకపోతే బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కక్షి దారులతో కలిసి తప్పని పరిస్థితులలో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# పేద ప్రజలకు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు మరువలేనివి

*వితుంగతుర్తి . జూలై 16. ప్రభాతవాస్తమాజంలోపేద*

ప్రజలకు లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు మరువలేని డిస్టిక్ డిఎంటి కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పద్మశాలి భవనంలో లయన్స్ క్లబ్ సూర్యాపేట వారి సౌజన్యంతో నూతనంగా తుంగతుర్తిలో ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం తుంగతుర్తి క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు బుక్స్ .పెన్నులు పంపిణీ చేశారు .1917 సంవత్సరంలో లయన్స్ క్లబ్బులు ప్రారంభమై 200కు పైగా దేశాలలో సుమారు 14 లక్షల మంది సభ్యత్వం పొంది అనునిత్యం ఉచిత సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం నూతన క్లబ్ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమ నిర్వహించారు. క్లబ్ అధ్యక్షునిగా పోలవరపు సంతోష్ ,ప్రధాన కార్యదర్శిగా పులుసు వెంకన్న ,కోశాధికారిగా గుండ గాని రాములు, ఉపాధ్యక్షులుగా తల్లాడ కేదారి ,ప్రోగ్రాం కోఆర్డినేటర్లుగా ఓరుగంటి శ్రీనివాస్ ,ఎలగందుల గిరి ,యాదగిరి గౌడ్ ,కేతిరెడ్డి రవీందర్ రెడ్డి ఎన్నుకున్నారు. సభ్యులుగా తల్లాడ శ్రీను ,గుడిపూడి లక్ష్మణరావు ,ఎలగందుల సంజీవ, వీరబోయిన రాములు



యాదవ్ ,గుడిపాటి సైదులు ,డాక్టర్ యాకానంద చారి ,పులుసు వెంకటనారాయణ గౌడ్ ,యాదగిరి ,వేణు, తల్లాడ శ్రీను, ఓరుగంటి సుభాష్, కేతిరెడ్డి లతా విజయకుమార్ రెడ్డి, డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఇండక్షన్ ఆఫీసర్ సతీష్ కుమార్, కోడి సంతోష్ ,సూర్యాపేట లయన్స్ క్లబ్ అధ్యక్షులు సుధాకర్ కుమార్, కొండల్ రెడ్డి, క్లబ్ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

# సమస్యలకు భయపడి ఆత్మహత్యలు లాంటి తప్పులు చేయొద్దు

*సూర్యాపేట జూలై 16 ప్రభాతవార్త :*

చిన్న చిన్న సమస్యలకు భయపడి ఆత్మహత్యలు లాంటి తప్పులు చేయొద్దు అని , కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి అన్నారు. ,పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా, బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నందు బాలికలకు పోలీసు అవగాహన కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు పెద్ద లక్ష్యాన్ని ఎంచుకోవాలి, ఇష్టంతో కష్టపడి చదవాలి.మీకు బరోసా కల్పించడానికి వచ్చాం అంటూ బాలికలకు సామాజిక అంశాలు, చదువుల ప్రాముఖ్యత, విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం, ఆకర్షణల, బాలికలకు దృడ సంకల్పం, మానసిక ధైర్యం, వేధింపులపై పిర్యాదు చేయడం, సమస్యలను ఉపాధ్యాయులకు తెలియజేయడం అంశాలపై అవగాహన కల్పించారు. ఎస్పీ నరసింహ ఐపిఎస్,మాట్లాడుతూ బాలికలు మానసిక సంకల్పము, మానసిక దృఢత్వం, మానసిక ధైర్యము కలిగి ఎలాంటి సందర్భాలనైనా ఎదుర్కొని నిలబడాలి అన్నారు. బాలికల మహిళల రక్షణలో శాఖ నిరంతరంగా పని చేస్తుందని అన్నారు. సమస్యలకు కుంగిపోకుండా దృడ సంకల్పంతో లక్ష్యాలను సాధించడానికి ముందుకుసాగాలి, ఉన్నతన స్థానం సాధించాలి అన్నారు. ఫేస్బుక్ వాట్సప్




ఇన్స్టా లాంటి సోషల్ మీడియాలో బాలికలు వ్యక్తిగత సమాచారం ఫోటోలు పెట్టడం వల్ల సమస్యలు ఎదురవుతాయని వీటిని పరిచయస్తులో, అపరిచితులో మార్ఫింగ్ చేసి వేధింపులకు పాల్పడతారని తెలిపారు.మహిళా పోలీసు సిబ్బంది గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు.. పోలీస్ కళాబృందం సభ్యులు సోషల్ మీడియా ప్రభావం, వేదింపులు నిర్మూలించడం పై సాంస్కృతిక, జానపద పాటలతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, ఎంఈఓ దారా సింగ్, ఎస్సై శ్రీకాంత్, పాటశాల హెడ్ మాస్టర్ సరస్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## సూర్యాపేట వార్త

# మహిళలకు, బాలికలకు రక్షణగా సఖి కేంద్రాలు

*తుంగతుర్తి. జూలై 16. పభాతవార్త*



మహిళలకు, బాలికల రక్షణగా సఖి కేంద్రాలు పనిచేస్తున్నాయని సూర్యాపేట సఖి కేంద్రం వర్కర్ సుజాత , రజిత బుధవారం తుంగతుర్తి మండలంలోని పలు గ్రామాలలో పత్తి, వరి పొలాల్లో పనిచేస్తున్న కూలీలకు సఖి కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహహింస స్త్రీలపై ప్రస్తుతం జరుగుతున్న లైంగిక దాడులను సామాజిక మాధ్యమాల పాత్రల గురించి వివరించారు. మహిళలు స్వీయ రక్షణ హక్కుల పట్ల చైతన్యం సమస్య ఎదురైనప్పుడు తగిన మార్గాలను ఎంచుకుని ధైర్యం మహిళల్లో పెంపొందించడమే సఖి కేంద్రాల ప్రధాన లక్ష్యమని అన్నారు. మహిళలకు ఏ కష్టం వచ్చినా హెల్ప్ లైన్ నెంబర్ 181 ఫోన్ ద్వారా సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని చుట్టు కాముడు

*తుంగతుర్తి . జూలై 16. పభాతవార్త*



పంటలు ఎండిపోతున్నాయని మహిళలు వరుణ దేవుడు కరుణించాలని కోరుతూ బుధవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలోని ప్రధాన కూడలిలో మహిళలు వర్షాల కోసం చుట్టు కాముడూ ఆడుతూ పాటలు పాడుతూ వరుణ దేవున్ని వేడుకొన్నారు.

# ఉద్యమాలు ఊపిరిగా జీవించిన దొడ్డా నారాయణరావు

*.సూర్యాపేట టౌన్, జూలై 16, ప్రభాతవార్త:*

ఉద్యమాలే ఊపిరిగా... పోరాటం ప్రాణంగా తన యావత్ జీవితాన్ని గడిపిన దొడ్డ నారాయణరావు ధన్యజీవి అని ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. బుధవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం బొమ్మగాని ధర్మ బిక్షం భవన్ లో జరిగిన దొడ్డ నారాయణరావు సంతాప సభలో ఓపాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ.... స్వాతంత్ర ఉద్యమం లోను ఆ తర్వాత జరిగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు అనేక ప్రజా ఉద్యమాలు ముఖ్యంగా నందికొండ ప్రాజెక్టు సాధన లోనూ భూ పోరాటాలలోను, తాగునీరు సాగునీరు సాధనకై నల్లగొండ జిల్లా సమగ్ర అభివృద్ధికై జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన ఘన చరిత్ర నారాయణరావుది అని ఆయన కొనియాడారు. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా అనేక సామాజిక ఉద్యమాలను కూడా ఆయన నాయకత్వంలో నిర్వహించారని ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు బానిసగా మారడాన్ని ఆయన జీర్ణించుకోలేక మధ్య రహిత సమాజం నిర్మించాలని కార్యక్రమాలు నిర్వహించి ఉమ్మడి జిల్లాలోని చిలుకూరు కు ఒక ప్రత్యేక స్థానం గుర్తింపు తెచ్చారని, సింగిల్ రెండో చైర్మన్గా గ్రామ సర్పంచ్ గా మండల పరిషత్ అధ్యక్షుడిగా సుమారు నాలుగు దశాబ్దాలు పాటు ప్రజాప్రతినిధిగా కొనసాగిటప్పటికీ మచ్చలేని నాయకుడిగా ఆయన ప్రజా హృదయాలలో నిలిచిపోయారని ఆయన అన్నారు. కార్యక్రమానికి జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు అనంతుల మల్లీశ్వరి బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యల్లంల యాదగిరి మేకల శ్రీనివాసరావు బూర వెంకటేశ్వర్లు బద్దం కృష్ణారెడ్డి ఎస్.కె లతీఫ్ దేవ్నర మల్లీశ్వరి కత్తి శ్రీనివాసరెడ్డి ఉప్పతల కోటమ్మ చిలక రాజు శ్రీను గొంగడి భద్ర రెడ్డి పున్నయ్య పాల్గొన్నారు.



## కస్తూర్బా గాంధీ పాఠశాలలో పోలీసు భరోసా విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసులు



గరిడేపల్లి, జూలై 16, ప్రభాతవార్త :

గరిడేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కస్తూర్బా గాంధీ పాఠశాలల లక్ష్యం పేద కుటుంబాలకు చెందిన బాలికలకు ఉత్తమ విద్య అందించడమేనని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుపై ఆసక్తి చూపించి క్రమశిక్షణతో జీవితం గడపాలని సూచించారు. సమాజంలో మహిళల ప్రాధాన్యత ఎంతో ఉందని, వారు మానసికంగా ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలపై స్పష్టత ఇచ్చి, చిన్నప్పటి నుంచే బాలికలు తమ సురక్షిత పరిధిని అర్థం చేసుకోవాలన్నారు. చదువుతో పాటు సామాజిక అంశాలపై అవగాహన, మంచి స్నేహితులతో కలిసిమెలిసి ఉండడం, ఇబ్బందులను ఉపాధ్యాయులకు తెలియజేయడం వంటి విషయాలపై ఆయన విద్యార్థులకు వివరించారు. బాలికలు చదువుకునే వయస్సులో ప్రేమ వంటి ఆకర్షణలకు లోనై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, ఆత్మహత్యల ధోరణిని వీడాలని, ఏవైనా వేధింపులు ఎదురైతే వాటిపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. వారు తమ లక్ష్యాలను స్పష్టంగా ఎంచుకుని కష్టపడి చదివి మంచి భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తెచ్చేలా ప్రవర్తించాలన్నారు. బాలికల రక్షణ చట్టాలు, షీ టీమ్స్, పోలీసు శాఖ లక్ష్యాలు గురించి వివరించారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్, ఎస్ఓ శైలజ, మహిళా కానిస్టేబుళ్లు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చేయూత



గరిడేపల్లి, జూలై 16, ప్రభాతవార్త

:అనారోగ్యం పాలైన పేద కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయనిధి చేయూతగా నిలుస్తుందని మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్ మియా తెలిపారు. మండలంలోని కీత వారి గూడెం గ్రామంలో ఎనిమిది మంది నిరుపేద కుటుంబాలకు మంజూరైన నాలుగు లక్షల రూపాయల చెక్కులను బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనారోగ్యం పాలై చికిత్స పొందిన నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకునే అవకాశాన్ని కల్పించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సీఎంఆర్ఎఫ్ నిరుపేద కుటుంబాలకు ఎంతో అండగా ఉంటుందని తెలిపారు. గ్రామాల్లోని తదుపునూరి అనసూయమ్మ కు 60 వేలు, శ్రీపాద గోవిందమ్మకు 60 వేలు, కుకడపు భరత్ 60 వేలు, చామకూరి మట్టయ్యకు 40 వేలు, బొమ్మ కంటి రామయ్యకు 60 వేలు, పాలెల్లి లిఖిత కు 38,500, దుప్ప ముత్యాలకు 32,500, షేక్ హుస్సేన్ కు 25 వేలు, కిత చంద్రకళకు 25,500 రూపాయలు మంజూరు కాగా సంబంధిత చెక్కులను బాధిత కుటుంబాలకు ఆయన అందజేశారు. కార్యక్రమంలో కీత సోమయ్య, నర్సింగ్ వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, రామ్మూర్తి, వెంకన్న, సైదులు, మీరా, మదార్, పఠాన్ మదార్, నరసయ్య, కోటయ్య, బక్కయ్య, అంజయ్య, హుస్సేన్, రవి, నరసింహారావు, సైదులు, అంజి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా 1.20 లక్షల ఇంటర్ విద్యార్థులను చేర్పించడమే లక్ష్యం

నేరేడుచర్ల జూలై 16 ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా 430ప్రభుత్వ జూనియర్ కళాశాలలోకి ఈ విద్యా సంవత్సరం 1.20 లక్షల మంది విద్యార్థులను చేర్పించడమే లక్ష్యం అనిఇంటర్ బోర్డ్ జాయింట్ సెక్రెటరీ భీమ్ సింగ్ అన్నారు, బుధవారం రాత్రి ఆయన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన సందర్భంగా మాట్లాడుతూ గత సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు 65,000 మంది విద్యార్థులు హాజరైనట్లు, ఈ విద్యార్థులతో పాటు 30!!అదనంగా ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులను చేర్పించడానికి కృషి చేస్తున్నట్లు, ఇప్పటికే 90000 మంది విద్యార్థులు చేరినట్లు వివరించారు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను పూర్వ వైభవం తేవడానికి ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు, ప్రణాళిక బద్ధంగా విద్యార్థుల నమోదును పెంచి, నూరు శాతం హాజరు శాతం ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు, కళాశాలలకు మంజూరు చేసిన బడ్జెట్ ను సద్వినియోగంచేసుకోవాలని సూచించారు, రామన్న రోజులలో విద్యార్థులకు బయోమెట్రిక్ ఏర్పాటు చేసి విద్యార్థుల సమాచారాన్ని తల్లిదండ్రులకు తెలిసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు, ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉత్తమ బోధన అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు, సకాలంలో సిలబస్ పూర్తయ్యే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పెంచే విధంగా కృషి చేస్తున్నామన్నారు, ప్రధానంగా డ్రాప్ అవుట్స్ మీద దృష్టి పెట్టాలని పదో తరగతి పాస్ అయి ఇంటికి పరిమితమైన వారిని గుర్తించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించాలని సూచించారు. అలాగే కళాశాల ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కోసం వివిధ వసతుల సౌకర్యం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వచ్చే సంవత్సరం ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు. అలాగే ప్రభుత్వ నిబంధనల మేరకు విద్యార్థుల పేరెంట్స్ మీటింగ్ కూడా పెట్టాలని సూచించారు. విద్యతోపాటు ఆటపాటలు సాంస్కృతి కార్యక్రమాలపై కూడా దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు కేవీఎన్ రావు ప్రణతి తదితరులు పాల్గొన్నారు

## మాధవ నర్సింగ్ హోమ్ లో స్కానింగ్ గది సీజ్





నేరేడుచర్ల జూలై 16 ప్రభాతవార్త

నేరేడుచర్ల లోని మాధవ నర్సింగ్ హోమ్ లో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న స్కానింగ్ మిషన్ గదిని బుధవారం డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ జయమనోరి సీజ్ చేశారు,నేరేడుచర్ల మాధవ నర్సింగ్ హోమ్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ బృందం ఆకస్మికతనికి చేశారు, తనిఖీల్లో భాగంగా స్కానింగ్ సెంటర్లో రిజిస్ట్రేషన్ చేయని స్కానింగ్ మిషన్ గుర్తించడంజరిగింది ,రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ మిషన్ వాడకూడదని పిసిపి యన్డిటి యాక్ట్ 1994 ప్రకారం జిల్లాలోని ఏ ఇన్స్టిట్యూట్లో అయినా, ఏ స్కాన్ సెంటర్లో అయినా, ఎక్కడైనా పుట్టబోయే బిడ్డ యొక్క లింగ నిర్ధారణ అనేది చేయకూడదని, ఏ ఫెసిలిటీ ఆయన అధికారుల దృష్టికి వస్తే పిసిపి ఆక్ట్ ప్రకారం ఫెసిలిటీని మూసి వేయడం జరుగుతుందని రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ సెంటర్ నడిపిన మూసి వేయడం జరుగుతుందని జయ మనోరి తెలిపారు. నేడు నేరేడుచర్ల లోని మాధవ నర్సింగ్ హోమ్ లోగల స్కానింగ్ మిషన్ గదిని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో లింగ నిర్ధారణ సమాచారం అందించే స్కానింగ్ మిషన్ల వివరాలను తెలియజేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ నజియా టీవీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీశైలం సిసి రవితేజ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వృత్తి పట్ల నిబద్ధత కలిగిన ఉపాధ్యాయురాలు

నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 16

చేస్తున్న ఉపాధ్యాయ వృత్తి పట్ల నిబద్ధతను, సమయస్ఫూర్తిని, సేవాదృక్పథాన్ని మరియు విద్యార్థుల పట్ల ప్రేమ, ఆదరణ చూపించి వారిని తమ సొంత పిల్లల్లా చూసుకున్న ఉపాధ్యాయురాలు నార్కట్పల్లి ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా రిటైర్ అయిన డి.భారతి అని కొనియాడారు మండల విద్యాధికారి కుకుట్ల నర్సింహ్మ.బుధవారం పాఠశాల ఆవరణలో ఆమె ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.భాను అధ్యక్షతన ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడి ఆమె సేవలను కొనియాడారు.ఉద్యోగ విరమణ అనంతరం ఆమె తన శేష జవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని కోరుకున్నారు.నార్కట్పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డి.రాములు మాట్లాడుతూ ఎంతో ఉత్తమ మైన బోధనా పరిజ్ఞానం కలిగిన ఉపాధ్యాయురాలని కొనియాడారు.అనంతరం ఆమెను శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు జయమ్మ,వెంకట్ రెడ్డి,విజయలక్ష్మి,స్వప్న,శశిమ,ఎంఆర్సి సిబ్బంది ,అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ తహసిల్దారుగా సురేష్ కుమార్

మిర్యాలగూడ జులై 16 ప్రభాతవార్త



మిర్యాలగూడ తహసిల్దారుగా సురేష్ కుమార్ బుధవారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. మిర్యాల గూడలో పనిచేస్తున్న తాసిల్దార్ హరిబాబు రెండు నెలల క్రితం నల్గొండకు బదిలీ కాగా ఆయన స్థానంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో డి ఏ ఓ గా పని చేస్తున్న శ్రీనివాస్ శర్మ మంగళవారం వరకు ఇంచార్జ్ తహసిల్దారుగా బాధ్యతలు నిర్వహించారు. మాడుగులపల్లి మండల కేంద్రంలో తహసిల్దార్ గా పనిచేస్తున్న సురేష్ కుమార్ ను మిర్యాలగూడ తాసిల్దారుగా బదిలీ కాగా బుధవారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ మండల, మున్సిపాలిటీలో భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను సమగ్ర విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ సురేష్ కుమార్ కు డిప్యూటీ తహసిల్దార్ రజనీకాంత్.సీనియర్ అసిస్టెంట్ లు, మతిన్, సత్యనారాయణ, ఆర్ఐలు రాగూర్ రామకృష్ణ, కృష్ణ, రెవిన్యూ సిబ్బంది తదితరులు స్వాగతం పలికారు.

## ఘనంగా పంచ కుండాత్మక చండీ కుబేర పాశుపత యాగం

నార్కట్పల్లి ప్రభాతవార్త జులై 16



హైద్రాబాద్ కాచీగూడ తుల్జ భవన్ లో ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14,15,16 తేదిలలో నిర్వహించిన పంచకుండాత్మక చండి కుబేర పాశుపత యాగంలో భాగంగా నార్కట్ పల్లి చిట్యాల రామన్నపేట నకిరేకల్ మండలాల నుండి అర్చకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వాహించారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు పాడి పంటలతో సుఖ సంతోషాలతో ధన, కనక, ఆయు, ఆరోగ్యంతో ఉండాలి అని రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం వారు ఈ యాగాన్ని నిర్వహించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ,మంత్రి శ్రీధర్ బాబు, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, సముద్రాల వేణుగోపాల్ , వివిధ జిల్లాల రాజకీయ నాయకులు పాల్గొన్నారు. నార్కట్పల్లి చిట్యాల మండలం నుండి అర్చకులు, నార్కట్పల్లి మండల ధూప దీప నైవేద్య కన్వీనర్ గుండెపూడి జానకిరామశర్మ, ఉత్తరపల్లి నరసింహాచార్యులు, అక్కినపల్లి భీష్మాచార్యులు, నాగార్జున ,సత్యనారాయణ శర్మ, గుండెపూడి కార్తీక్ శర్మ, ఉత్తరపల్లి మణికంఠ చార్యులు, తిరునగర్ లక్ష్మీమయ్యస్వామి, తిరునగర్ రామూర్తి,వనం రమేష్, గిన్నేల రవిశర్మ, మహేష్ శర్మ అన్ని జిల్లాల నుంచి దాదాపు నాలుగు వేలమంది అర్చకులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి కల నెరవేర్చుకోవా

## సిఐ రామకృష్ణారెడ్డి

*మోతె..జూలై 16 ప్రభాత వార్త*

విద్యార్థినిలు కష్టపడి చదివి తమ కల నెరవేర్చుకోవాలని సిఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల బాలికల పాఠశాలలో ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించారు. చదువు వారి అభ్యున్నతికి ఎంతో తోడ్పడుతుందని, విద్యార్థినీలు కష్టపడి చదివి తమ కల నెరవేర్చుకోవాలని ఆయన తెలిపారు. బాలికలు ఆత్మవిశ్వాసం, మానసిక ధైర్యం కలిగి ఉండాలని, సమస్యలు వస్తే కుంగిపోకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని వారికి సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాల నందు బాలికలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఇలాంటి ధోరణి మానాలని, బాలికల ఆలోచనలో



మార్పు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మంచి భవిష్యత్తు కోసం కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు, విద్య నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై యాదవెందర్ రెడ్డి, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మిత్రలకు తక్షణమే వేతనాలు చెల్లించాలి

*సూర్యాపేట టౌన్, జూలై 16, ప్రభాతవార్త:*

నాలుగు నెలలుగా ఆరోగ్య మిత్రలకు వేతనాలు అందక అవస్థలు పడుతున్నారని తక్షణమే జిల్లా అధికారులు స్పందించి వేతనాలు అందేలా చూడాలని ఆరోగ్య మిత్ర శ్రీరంగం రమేష్ బుధవారం ఒక ప్రకటనలో జిల్లాలో 23 మంది ఆరోగ్య ఆరోగ్యశ్రీలో ఆరోగ్య మిత్రలుగా పనిచేస్తున్నామని గత నాలుగు నెలల నుంచి వేతనాలు రాకపోవడంతో మా ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ కాలపరిమితి ఒక సంవత్సరం పూర్తయినదని మళ్లీ



ఏజెన్సీ రెన్యువల్ కాకపోడంతో వేతనాలు రావడం లేదని మా కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ఐ మినప ాయించి 13600 వస్తున్నాయని తక్కువ వేతనాలతో అనేక ఆర్థిక సమ స్యలతో కొట్టుమి ట్టాడ ుతున్నామని వాపోయారు. కుటు ంబ పోషణ లేక పస్తులు ఉండే పరిస్థితి దాప ురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వేతనాలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సామాజిక అంశాలు, చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి.

*.నూతనకల్.. జూలై 16 ప్రభాతవార్త.*

.విద్యార్థులు సామాజిక అంశాలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తుంగతుర్తి సీఐ నరసింహారావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుండ్ల సింగారం గ్రామంలోని కస్తూరిబా పాఠశాలలోని విద్యార్థిని లకు పోలీసు ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులు సామాజిక అంశాలు చట్టాలపై అవగాహన తప్పక కలిగి ఉండాలని, అలాంటప్పుడే సమాజంలో మంచి చెడుల పై దృష్టి సారిస్తారని, ఏమి చేయాలి ఏమి చేయకూడదు అనే విషయాలపై అవగాహన ఏర్పడుతుందని అన్నారు. ప్రజలను, విద్యార్థులను, యువతను చైతన్య పరచడానికే పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సమాజంలో యువత




మాదకద్రవ్యాలకు, ఆన్లైన్ బెట్టింగులకు అలవాటు పడకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వాస ప్రవీణ్ కుమార్ ,హెడ్ కానిస్టేబుల్ నారాయణ, సిబ్బంది నరేష్, నవీన్ రెడ్డి ,సాయిరాం, కార్తీక, రవిచంద్రిక, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రెవెన్యూ దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్

*మోత్కూర్ జులై 16*



భూభారతి రెవెన్యూ దరఖాస్తుల వెంటనే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. బుధవారం మోత్కూర్ మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం సందర్శించి భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఆయన పరిశీలించి సమస్యలు ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. అనంతరం మోత్కూరు మండలం పాటి మట్ల గ్రామానికి సందర్శించి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పనులను పరిశీలించి పనులు పూర్తి చేసి వారికి వెంటనే బిల్లు చెల్లించాలని ఆదేశించారు. పనిలో కూడా త్వరితగతిన లబ్ధిదారులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ జ్యోతి డిప్యూటీ తాసిల్దార్ ఉపేందర్ పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

*భువనగిరి రూరల్ జూలై 16 ప్రభాతవార్త*



:స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సందర్శించి మాట్లాడుతూ ఢిల్లీకి రాజు అయిన తల్లికి కొడుకే అయినట్లుగా అధికారికంగా ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి అయినా పార్టీకి ప్రతి ఒక్కరు విధేయులమేనని, పార్టీ కార్యాలయం దేవాలయం లాంటిదని సమన్వయంతో పనిచేసి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అండం సంజీవరెడ్డిని అభినందిచారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాష్ట్రస్థాయి కోఆర్డినేటర్ పి ప్రమోద్ కుమార్, జనగాం ఉపేందర్ రెడ్డి, ఎల్లముల సంజీవరెడ్డి, బర్రె జహంగీర్, యాదగిరి గౌడ్, పడిగెల ప్రదీప్, పిట్టల బాలరాజ్, శ్యామ్ గౌడ్, కృష్ణారెడ్డి,, సిరికొండ శివకుమార్, గుమ్మిడి రమేష్, రాచమల్ల రమేష్, మంచు కంటి కృష్ణమూర్తి, సామల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డు పల్లికిష్టమకు నివాళులర్పించిన బిజెపి నాయకులు

*మోత్కూర్ జులై 16 ప్రభాతవార్త*



రాష్ట్ర మీడియా సెల్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి అధ్యక్షులు నార్త్ జోన్ ఇంచార్జ్ బొడ్డు పెల్లి వెంకటేశ్వర్లు మాతృమూర్తి బికిష్టమ్మ మరణించడంతో బిజెపి నాయకులు బుధవారం ఆమె భౌతిక కాయన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జి సోమనర య్య, గౌరు శ్రీనివాసు, ఏనుగు జితేందర్ రెడ్డి, పోచం సోమయ్య, గూడె మధుసూదన్ యాదవ్, తీగల శ్రీధర్ గౌడ్, తదితరులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ప్రకాశం శర్మ వర్ధంతి సభను జయప్రదం చేయండి

*మోత్కూర్ జులై 16 ప్రభావతవార్త*



ప్రజా ఉద్యమ నాయకుడు పీడిత ప్రజల విముక్తికై పోరాడిన కామ్రేడ్ ప్రకాశం శర్మ 9వ వర్ధంతి సభ మోత్కూరు మోత్కూరు మున్సిపాలిటీ బుజిలా పురం గ్రామంలో శుక్రవారం ఉదయం జరుగుతుందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట్ నర్సు తెలిపారు. బుధవారం మోత్కూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రకాశం శర్మ తొమ్మిదవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ వర్ధంతి సభకు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ, చెరుపెల్లి సీతారాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, రాచకొండ రాములమ్మ హాజరవుతారని ఆయన తెలిపారు. కార్యకర్తలు పార్టీ సీనియర్ నాయకులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ.

*.మోతె.. జులై 16 ప్రభాతవార్త.*



.మోతె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విద్యార్థుల ప్రయోజనార్థం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దోసపాటి రమణ శ్రీనివాస్ దంపతులు రూ .15వేల రూపాయల విలువ గల మైక్ సెట్ ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శోభ బాయ్, లక్ష్మీ ్మ కామేశ్వరి, ఆనంద్ కిషోర్ ,కవిత ,ఉషారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్షం కోసం చుట్టూ కాముడు కరుణించిన వానదేవుడు

*మోత్కూర్ జులై 16 ప్రభాతవార్త*

గత 30 రోజులుగా వర్షాలు లేక పత్తి కందిచేనులు ఎండిపోతుండడంతో దిక్కుతోచని రైతులు గత రెండు మూడు రోజుల నుండి కొండాపురం గ్రామ ప్రజలు రోజు చుట్టు కాముడు వేస్తూ వాన దేవుని వేడుకోవడంతో బుధవారం మంచి వర్షం కురిసింది. గ్రామస్తులు సంతోషంతో ఆనందంతో సంబరంగా వర్షం లోనే చుట్టు కాముడు వేశారు. రైతుల ముఖాలలో వెలుగులు నిండాయి. పోసిన నారు నాటు పెట్టక నష్టపోయిన రైతులు పత్తి విత్తనాలు మొలకెత్తి 40 రోజులు కావస్తున్న సరియైన వర్షం లేక మొక్కలు సరిగా ఎదగక దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్న రైతులకు బుధవారం కుడిచిన వర్షంతో రైతుల ముఖాలలో సంతోషాలు విరజిన్నాయి.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

## భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



*భువనగిరి, జూలై 16 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ఏ.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర రావు పాల్గొన్నారు. భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏ సంక్షేమ పథకం మొదలుపెట్టిన ముందు మహిళలకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు మహిళలు ధైర్యంగా ముందుకు తీసుకుపోతున్నందుకు మహిళలందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలుతెలుపుతున్నామన్నారు .ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. మహిళలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూపాయలకే వంట గ్యాస్ ఇచ్చి మహిళలను ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఆరోగ్యం సరిగా లేకపోతే ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వం నుండి 5 లక్షల నుండి 10 లక్షల వరకు ఇస్తుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కూడా మహిళల పేరు మీదనే పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలా ఏ రంగంలో చూసినా మహిళలకే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఐకెపి కేంద్రాల ద్వారా 10 లక్షల క్వింటాల ధాన్యం మహిళా సంఘాల సభ్యుల ద్వారా సేకరించి దాదాపు 3 కోట్ల కమిషన్ సాధించారన్నారు. ఇవన్నీ మహిళలతోనే సాధ్యమన్నారు. బ్యాంకు లింకేజీ ద్వారా తీసుకున్న లోన్లను నూటికి నూరు శాతం చెల్లించినందున మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు ఫిష్ అవుట్ లెట్ ద్వారా ఎంతో లాభం పొందుతున్నారు అన్నారు . మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం బస్సుల యాజమాన్యులుగా మహిళలను చేయబోతుందన్నారు. పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా అన్ని రంగాల్లో మహిళలు ముందున్నారని, కరెంటు ఉత్పత్తి అయ్యేందుకు సోలార్ పవర్ ప్లాంట్ మహిళలకే ఇవ్వడం జరుగుతుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనేదే ముఖ్యమంత్రి ఆలోచన అని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ... ఇందిరా మహిళా శక్తి సంబరాలు రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో జరుపుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, వివిధ సంక్షేమ కార్యక్రమాలు మొదలుపెట్టిన ముందుగా మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు మహిళా సంఘాల ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల పనులు మహిళలకే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. గ్రామాలలో పలు అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, అద్దె బస్సులు, స్కూల్ యూనిఫామ్ స్టిచ్చింగ్, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ వంటి సంక్షేమ పథకాలు మహిళలకు ఇవ్వడం నిదర్శనం అని అన్నారు. మహిళ ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మన జిల్లాలో కూడా పెట్రోల్ బంకులు ఏర్పాటు మంజూరీ చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఆర్టీసీ బస్సులకు కూడా మహిళలే యాజమానులు కాబోతున్నారని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. బ్యాంకు లింకేజీ చెల్లింపులో 202425 ఆర్థిక సంవత్సరంలో జిల్లాను ముందంజలో ఉంచిన ఘనత మహిళలదేనన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం కూడా రాష్ట్రంలో ఇప్పటివరకు 90 శాతంతో యాదాద్రి జిల్లా ముందుందన్నారు. బ్యాంకు లింక్ కేజీల ద్వారా తీసుకున్న డబ్బులను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా వ్యాపారవేత్తలుగా మహిళలు ముందుండాలన్నారు .ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణం కట్టుకునే స్తోమత లేని వారికీ మహిళా సంఘాల ద్వారా లోన్ ఇప్పించి ఇల్లు మొదలు పెట్టించామన్నారు. మహిళలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు.

# విషం చిమ్ముతున్న బాయిలర్లు

## ఇటువైపు చూడని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్

*బొమ్మలరామారం జూలై 16 ప్రభాతవార్త :*



టైర్ల కంపెనీతో దాని నుండి వచ్చే వాసనతో తట్టుకోలేకపోతున్నా జ సైతం లెక్కచేయకుండా వార్త కథనాలు రాస్తున్న నన్నేం చేస్తారు అనే పోకడతో విచ్చలవిడిగా టైర్లు రిసైకిలింగ్ పేరుతో టైర్లను కాలు స్తూనే ఉన్నారు. ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్న నిమ్మకు నీరెత్తినట్టుగా మామూళ్ల మత్తులో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు వ్యవరిస్తున్నారు. అని ప్రజలు దుయ్యబ డుతున్నారు. ప్రజా ఆరోగ్యాలతో చెలగ ాటమా డుతున్న కంపెనీలపై చర్యలు తీసుకోకపోగా ప్రజా ఆరోగ్యాల పైన చెలించని అధికారులు ఇటువైపు చూడకపోవడం విడ్డూరం. కంపెనీ యాజమాన్యాలు వీళ్లేం చేస్తారులే అని ధోరణి తో యెదేచ్ఛగా టైర్లు రీసైకిలింగ్ పేరుతో భారీగా కాల్చి పొగ మంచుగా కార్బన్డయాక్సైడ్ ను విడుదల చేస్తున్నారు. అటుగా వస్తున్న బాటసారులు బుధవారం సాయంత్రం వేళలో ఆ వాసన తట్టుకోలేక టైర్ల కంపెనీ నుండి వచ్చే పొగను వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల ద్వారా వారి వారి గ్రూపులలో పెడుతున్న అధికారులు చలనం రాకపోవడం విడ్డూరం. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న కంపెనీలపై చర్యలు తీసుకోవాలని బొమ్మలరామారం మండల ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి పెట్టి టైర్ల కంపెనీలపై తీవ్రమైన చర్య తీసుకొని లైసెన్స్ రద్దు చేయాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

# మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని విమర్శించే అర్హత ఎమ్మెల్యే వీరేషానికి లేదు

## టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్

*కట్టంగూర్, జూలై 16, ప్రభాతవార్త,*

ఖ నల్లగొండ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన రాష్ట్ర మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిని విమర్శించే అర్హత నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేషానికి లేదని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ విమర్శించారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రమైన కట్టంగూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రసన్నరాజ్ మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తన స్థాయిని మరచి మాట్లాడుతున్నాడని, ఆయనకు రాజకీయ బిక్షపెట్టిన మంత్రి జగదీశ్వర్ రెడ్డిని ఈ విధమైన మాటలు మాట్లాడటం దురదృష్టకరమని ఆయన అన్నారు. ఎమ్మెల్యే తీరు తిన్నంటి వాసాలు లెక్క పెట్టే విధంగా ఉందన్నారు. జగదీశ్వర్ రెడ్డిని విమర్శించే ముందు తొలుత వీరేశం ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి గెలవాలని ప్రసన్న రాజ్ డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో వీధిలైట్లు, పారిశుద్ధం,



రోడ్లు ఇలా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అనేలాగా నియోజకవర్గము ఉన్నదని, ముందు నకిరేకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులు యాదవ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, మేకల రమేష్, పాదూరి శిశుపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి కలిసిన వేముల

*.. ప్రభాతవార్త నకిరేకల్ జూలై16*



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని మరా ్యదపూర్వకంగా కలిసినకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంఈ సం దర్భంగానకిరేకల్ నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు, సానుకూలంగా స్పందించి వెంటనే విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



## కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నిడమనూరు ప్రభాతవార్త జూలై 16*

నిడమనూరు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె ఈ సందర్భంగా మా ట్లాడుతూ విద ్యార్థులకు నాణ్యమైన భోజనం గుణాత్మక విద్యను అందించాలని ఆమె అన్నారు. కేజీబీవీ ఆవరణ మౌలిక వసతులు, వంటగది, డ్రైనేజీ సిస్టం, స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులతో ముఖాముఖి వంటల గురించి, వంట సామాగ్రి గురించి విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా వివిధ సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి జవాబులను రాబట్టి ప్రతిభావంతుల లైన విద్యార్థులకు చాక్లెట్లు పంచారు. విద్యాసంస్థల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనం విషయంలో రాజీ పడవద్దని ఎక్కడ అపరిశుభ్రత కు తావివ్వొద్దని మధ్యాహ్న భోజనం నాణ్యత ఉండాలని , గుణాత్మక విద్యను అందించాలని ఆమె అన్నారు. విద్యార్థులను చైతన్యం చేయాలని వంటగది శుభ్రంగా ఉండాలని తాగునీరు, భోజనం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆమె చెప్పారు. వంటగదిలోని సరుకులను ఆమె స్వయంగా రుచి చూసి. తనిఖీ చేశారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నిడమనూరు తాసిల్దార్ జంగాల కృష్ణయ్య, ఎంపీడీవో గుర్రం వెంకటేశం, ఎంఈఓ లావూరి వెంకన్న, ఏఈలు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



